జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 21 మే 2026 పేజీలు : 8

# యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగపరచుకొని ఉన్నతంగా స్థిరపడాలి



జిల్లా కలెక్టర్ రాజర్షిషా
ఎమ్మెల్యే పాయల శంకర్

యువతకు ఉపాధి మార్గాలను చూపేందుకు జాబ్ మేళ నిర్వహించడం అభినందనీయం

14

## ఉమ్మడి జిల్లాలో ఇందిరమ్మ పండుగకు

# రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

10





# ఉమ్మడి కరీంనగర్ జిల్లా రామగుండం నియోజక వర్గం గోదావరిఖనిలో

**తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ ఆదేశాల మేరకు**

**ఉద్యమకారుల వేదిక సమావేశం ముఖ్యఅతిథి గా పాల్గొన్న రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్:**

**మే 20, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ లోని పెద్దపల్లి జిల్లా గోదా వరిఖని నియోజకవర్గ ఉద్యమకారుల వేదిక ఇంచార్జ్ నూతి తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశానికి ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్యమకారులతో కలిసి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల సంక్షేమం కొరకు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు నిజమైన ఉద్యమకారులనుగుర్తించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో అవమానాలు భరించి కేసులపాలై జైలు జీవితం అనుభవించిన కృషిచేసినిజమైన ఉద్యమ కారుల ఆశలు ఆశయాలు నెరవేర్చే రోజులు దగ్గర ఉన్నాయని తెలియ జేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమం కొరకు వేసిన కమిటీలోని ఇద్దరు ముఖ్య వ్యక్తులు తెలంగాణ ఉద్యమ కారులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, అదే విధంగా ప్రస్తుత ఎమ్మెల్సీ ఉద్యమకారులు కోదండరాం ను ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ తో కలిసి అన్ని విషయాలను చర్చించడం జరిగిందని అన్నారు. ఇబ్బంది పడ వలసిన అవసరం లేదని నిజమైన ఉద్యమకారులు అందరికీ ఫలితం దక్కుతుందని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఉద్యమకారుల సంక్షేమ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఎమ్మెల్సీ కోదండరాం రాష్ట్రవ్యాప్తం గా అన్ని జిల్లాలో పర్య టించి నిజమైన ఉద్యమ కారులను గుర్తిస్తామని. జైలు కేసులైన ఎఫ్ఐఆర్ కేసులైన, జైలు శిక్ష అనుభవించిన వారితోపాటు, ఎఫ్ఐఆర్ కేసులైన వారిని మరియు 1969 ఉద్యమకారులను మరియు 2001 నుంచి 2014 వరకు నిజమైన ఉద్యమకారులు ఎవరైతే ఉద్యమంలో పాల్గొన్న ఫొటోస్ మరియు పేపర్ కటింగ్స్ ఉంటాయో వారిని కూడా పరిగణలో తీసుకుంటామని ఉద్యమకారుల సంక్షేమం కొరకు ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరాం మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తెలిపారని ఉద్యమకారుల వేదిక రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ తెలిపారు





ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు సులోచన రాష్ట్ర కన్వీనర్ కళావతి రాష్ట్ర కో కన్వీనర్ తోడేటి స్వరూప కోడిపుంజుల జ్యోతి, చిలక శంకర్,అల్లి శంకర్, వీరాలాల్, ఉల్లాల మల్లేశం, పులి రాకేష్, అనిత, చౌదరి, సంపంగి, కనుక లక్ష్మి, పైడిపల్లి రమేష్,విజయ్ గౌడ్, ప్రసాద్ గౌడ్,శంకర్, రాధా ఉద్యమకారులు, ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

# ఔషధ రంగంలో పెరుగుతున్న అక్రమాలు సమాజానికి పెను ముప్పు

## ప్రజల ప్రాణాల కంటే లాభాలకు ప్రాధాన్యం పెరగడం ఆందోళనకరం

**మంచిర్యాల, 20, మే (ప్రజాజ్యోతి):** ఔషధ రంగంలో రోజురోజుకూ పెరుగుతున్న అక్రమాలు సమాజానికి పెను ముప్పుగా మారుతున్నాయని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు ప్రజలకు మెడికల్ షాపులపై ఉన్న నమ్మకం ప్రస్తుతం తగ్గిపోతుండటానికి కారణం నియంత్రణల లోపం, అర్హతలేని వ్యక్తుల చేతుల్లో మందుల విక్రయం సాగడమేనన్నారు. ఒకప్పుడు మెడికల్ షాపు



అంటే ప్రజలకు భరోసా కలిగించే ప్రదేశమని, అర్హత కలిగిన బీఫార్మసీ, డీఫార్మసీ చదివిన ఫార్మసిస్టులే మందులు అందించేవారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ప్రతి వంద మీటర్లకు ఒక మెడికల్ షాపు కనిపిస్తుండ గా, అనేక చోట్ల అర్హతలేని వ్యక్తులు మందులు విక్రయిస్తు న్నారని విమర్శించారు. యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, నిద్రమాత్రలు, షెడ్యూల్-హెచ్ మందులు ప్రిస్క్రిప్షన్ లేకుండానే విక్రయించడం ప్రజారోగ్యానికి తీవ్రమైన ప్రమాదమని అన్నారు. ఫార్మసీ విద్యను అభ్యసించిన వేలాది మంది యువతకు సరైన గౌరవం, ఉపాధి అవకాశాలు దక్కడం లేదని వేణు మాధవ్ తెలిపారు. అనేక ప్రాంతాల్లో ఫార్మసిస్టుల సర్టిఫికెట్లను అద్దెకు తీసుకుని షాపులు నడుపుతున్నారనే ఆరోపణ లు తీవ్రంగావినిపిస్తున్నాయని అన్నారు. షాపు బోర్డుపై ఫార్మసిస్టు పేరు ఉన్నప్పటికీ, లోపల మందులు ఇచ్చేది అనుభవం లేని వ్యక్తులేనని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఫార్మసిస్టులు మరణించిన తరువాత కూడా వారి లైసెన్సులతో మెడికల్ షాపులు కొనసాగుతున్నాయ నే ఆరోపణలు రావడం మరింత ఆందోళనకర మన్నారు. మరోవైపు ఫార్మసీ రంగంలో పనిచేసే ఉద్యోగు లకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఆరోగ్య భద్రత వంటి హక్కులు కూడా అందడం లేదని తెలిపారు. ఈ పరిస్థితుల వల్ల ప్రజల్లో మెడికల్ షాపులపై నమ్మకం తగ్గుతూ, చాలామంది ఆన్‌లైన్ మెడిసిన్ యాప్స్, ఇంటర్నెట్ సలహాలు, ఏఐ ఆధారిత సమాచారంపై ఆధారపడుతున్నార న్నారు. అయితే డాక్టర్ సలహా లేకుండా మందులు వాడటం, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం, స్వీయ వైద్యం వంటి సమస్యలు భవిష్యత్తులో మరింత పెద్ద ఆరోగ్య సంక్షోభానికి దారితీయవచ్చని హెచ్చరించారు. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఫార్మసిస్టులకు గౌరవప్రదమైన జీతాలు, క్రమబద్ధమైన విధానాలు అమలులో ఉన్నాయని, విదేశాల్లో అయితే అర్హత కలిగిన ఫార్మసిస్టు లేకుండా మెడికల్ షాపు నడవడం అసాధ్యమని తెలిపారు. మన దేశంలో మాత్రం నియంత్రణలు క్రమంగా బలహీనపడు తున్నాయనే విమర్శలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ఔషధ రంగంలో సమగ్ర సంస్కరణలు అత్యవసరమని వేణు మాధవ్ అన్నారు. ప్రతి మెడికల్ షాపులో అర్హత కలిగిన ఫార్మసిస్టు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బయోమెట్రిక్ హాజరు, సీసీటీవీ పర్యవేక్షణ, కఠిన తనిఖీలు అమలు చేయాలని సూచించారు. షెడ్యూల్-హెచ్ మందుల విక్రయంపై కఠిన నియంత్రణలు అవసరమని, నకిలీ మందులపై ప్రత్యేక దళాలు పనిచేయాలని కోరారు. "మందు అనేది ప్రాణాలను కాపాడేదిగా ఉండాలి గానీ ప్రాణాలు తీసేదిగా మారకూడదు. ఫార్మసిస్టు అనేది కేవలం ఒక సర్టిఫికెట్ కాదు, అది ప్రజారోగ్య బాధ్యత" అని అ న్నారు. ప్రభుత్వాలు, డ్రగ్ కంట్రోల్ అధికారులు, సమాజం ఇప్పటికైనా మేల్కొనాలని, లేకపోతే భవిష్యత్తులో ప్రతి కుటుంబం నకిలీ మందుల బారిన పడే ప్రమాదం ఉందని వేణుమాధవ్ హెచ్చరించారు.

# సింగరేణి-సీఐఎల్ సంయుక్త ప్రాజెక్టులపై కీలక చర్చలు

**మంచిర్యాల, 20,మే (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్, ఐఆర్‌టీఎస్ కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బి. సాయిరామ్‌ను కోల్‌కతాలోని కోల్ భవన్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ భవిష్యత్ విస్తరణ, బొగ్గు ఉత్పత్తి, గనుల నిర్వహణ, ఉద్యోగుల భద్రత, రైల్వే కనెక్టివిటీ, పరిపాలనా సంస్కరణలకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. సింగరేణి సంస్థకు నైనీ గనిలో ఉన్న అనుభ వాన్ని ఆధారంగా తీసుకుని, చందిపారా-అంగుల్ ప్రాంత పరిసరాల్లో ప్రస్తుతం నిర్వాహణలో లేని సీఐఎల్ బొగ్గు గనులను సంయుక్త భాగస్వామ్య విధానంలో (జేవీ మోడల్) నిర్వహించే అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. దేశీయ బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు సింగరేణి-సీఐఎల్ పరస్పర సహకారం కీలకమని అభిప్రాయపడ్డారు. సింగరేణిలో 40 వేలకుపైగా నైపుణ్యం కలిగిన ఉద్యోగ బలం ఉన్నప్పటికీ, జీసీవీఎఫ్ ప్రాంతంలో బొగ్గు నిల్వలు క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో భవిష్యత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని నిలబెట్టు కునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నులుగా ఉన్న ఉత్పత్తి స్థాయి, 2025-26 నాటికి 62 మిలియన్ టన్నులకు తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నా య గనుల అభివృద్ధి, సంయుక్త ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించారు. సీఐఎల్‌లో అమలవుతున్న ఓబీఆర్ మరియు కోల్ ఇంటిగ్రేటెడ్ కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్ విధానాలు, పారదర్శకత, ఖర్చు నియంత్రణలో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను సింగరేణిలో అమలు చేసే అంశంపైనా చర్చించారు. డీజిల్, ఎక్స్‌ప్లోజివ్‌లపై పీవీసీ క్లాజ్ అమలు, అలాగే డీజిల్ సరఫరాను ఎస్‌సీసీఎల్ పరిధి నుంచి కాంట్రాక్టర్ పరిధికి మార్చే విధానంలో రిటైల్ లేదా బల్క్ ధరల ఆధారంగా ఎన్‌ఐటీ నిబంధనల రూపకల్పనపై కూడా అభిప్రాయాలను పంచు కున్నారు. సీఐఎల్‌లో అమలులో ఉన్న డిపెండెంట్, కంపాషనేట్ గ్రౌండ్స్ ఉద్యోగ విధానం, మార్కెటింగ్ విభాగం నిర్మాణం, విజిలెన్స్ వ్యవస్థ పనితీరు వంటి అంశాలను అధ్యయనం చేసి, సింగరేణి లో సమర్థవంతమైన పరి పాలనకు ఉపయోగపడే మార్గాలపై చర్చించారు. తల్చేర్ ప్రాంతంలో బల్రామ్-పుట్టగడియా-టెంటులై నూతన రైల్వే కారిడార్ అభివృద్ధి ద్వారా బొగ్గు రవాణాను వేగవంతం చేసి, రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు.



## రెండు ఫొటోల విధానం వద్దు.. ఉపాధి కూలీలకు న్యాయం చేయండి

**కలెక్టర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం వినతి**



**ఆసిఫాబాద్ మే 20 ప్రజా జ్యోతి** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు ఫొటోల విధానం కారణంగా గ్రామీణ పేద కూలీలు ఉపాధి కోల్పోతున్నారని, వెంటనే ఆ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వికసిత్ భారత్ జీ-రంజీ చట్టం అమలు చేస్తే గ్రామీణ పేదలకు పని దొరకకపోవడమే కాకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవోల ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించి కార్మికుల హక్కులను కాపాడాలని కోరారు. కూలీలకు రోజుకు రూ.600 కనీస వేతనం చెల్లించాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, టెంట్లు, వైద్య సదుపాయాలు కల్పించాలని, ఎండల దృష్ట్యా ప్రత్యేక భత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని, ప్రతి కార్మికుడికి జాబ్ కార్డు, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, పనిముట్లను ప్రభుత్వమే సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. పని స్థలంలో ప్రమాదాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని, పట్టణ పేదలకూ ఉపాధి పనులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, నాయకులు బోర్కుటే రాజేందర్, సురేష్ పాల్గొన్నారు.

## పాత ప్రశాంత్‌కు కాంగ్రెస్ నేతల ఘన సన్మానం

**పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాయకుల సూచన**



**జైపూర్, మే 20: ప్రజా జ్యోతి** జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన టేకుమట్ల గ్రామానికి చెందిన పాత ప్రశాంత్‌ను బుధవారం మండల హెడ్ క్వార్టర్‌లో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తే భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్, వార్డు సభ్యులు గోదారి లక్ష్మీనారాయణ, గొనే అశోక్, అరుకుటి శ్రీశైలం, మాజీ వైస్ ఎంపీపీ నడిపెల్లి సత్యనారాయణరావు, మాజీ ఎంపీటీసీ మారుతి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ భాస్కర్ల రాజన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ల రాజయ్య, నామని నారాయణ, చి. రామచందర్, సంబోదు మధుకర్, గొనే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కెనాల్ పిచ్చి మొక్కలతో పంటలు పండేదెలా

**మంచిర్యాలరూరల్ మే20(ప్రజాజ్యోతి)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి గ్రామంలోని కొత్తపల్లి శివార్లో ఉన్న వ్యవసాయ భూములకు ప్రధానంగా వర్షాధారమే నీటి వనరుగా మారింది.వర్షాకాలంలో సాగు చేసే పత్తి,వరి పంటలకు కడం కెనాల్ ద్వారా నీరు అందిస్తున్నప్పటికీ,ప్రస్తుతం ఆకెనాల్లో పిచ్చి మొక్కలు,చెత్తాచెదారం పెరిగిపోవడంతో నీటి ప్రవాహం సజావుగా సాగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వేంపల్లి గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో ఇరిగేషన్ అధికారులు ఉపాధి హామీ పథకం పనుల ద్వారా కెనాల్లలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచినట్లు స్థానికులు తెలిపారు.కాని ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి రావడంతో ఉపాధి హామీ పనులు చేపట్టే అవకాశం లేకపోవడంతో కెనాల్ల నిర్వహణ నిలిచిపోయిందని రైతులు పేర్కొంటున్నారు. ఈనేపథ్యంలో వర్షాకాలం ప్రారంభానికి ముందే ఇరిగేషన్ అధికారులు స్పందించి కడం కెనాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు,వెదురు పొదలు, చెత్తాచెదారాన్ని తొలగించి కెనాల్ను శుభ్రపరచాలని,తద్వారా రైతుల పంటలకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## వేతన రోదనలతో ఉద్యోగుల కంటనీరు



**మంచిర్యాలరూరల్ మే20(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న చెక్‌పోస్ట్ సెక్యూరిటీ గార్డుల జీవితాలు దయనీయ స్థితికి చేరుకున్నాయి.ప్రభుత్వ శాఖల ఆదాయానికి కాపలా కాస్తున్న ఈగార్డుల కడుపు మాత్రం ఖాళీగానే ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఒకవైపు పంటల రవాణాపై పన్ను రుసుములు వసూలు చేస్తూ ప్రభుత్వ ఖజానాకు ఆదాయం తెచ్చిపెడుతుండగా,మరోవైపు తమకే జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు15 సంవత్సరాల క్రితం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష ఫలితాల ఆధారంగా నియమించబడిన ఈసెక్యూరిటీ గార్డులు వేంపల్లి చెక్‌పోస్ట్‌తో పాటు జిల్లా మార్కెటింగ్ శాఖ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు.ప్రతి నెల రూ.16 వేల నుండి రూ.18 వేల వరకు వేతనం రావాల్సి ఉండగా,గత ఏడాది కాలంగా ఒక్క రూపాయి కూడా అందలేదని తెలిసింది. “డ్యూటీలు మాత్రం రెగ్యులర్… జీతాలు మాత్రం జీరో” అన్నట్లుగా పరిస్థితి మారిందని బాధితులు వాపోతున్నారు. అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నామని,పిల్లల చదువులు ఇంటి అద్దెలు,నిత్యావసరాలు కూడా భారంగా మారాయని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.జిల్లా మార్కెటింగ్ శాఖలో పూర్తి స్థాయి జిల్లా అధికారి లేకపోవడం,ఇన్‌చార్జ్ వ్యవస్థ కొనసాగు తుండటం వల్లే తమ సమస్యలు పట్టించుకునే వారు లేరని సిబ్బంది ఆరోపిస్తున్నారు.కార్యాలయ సెక్రటరీ కూడా స్పందించక పోవడంతో ఎవరి వద్ద న్యాయం కోరాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది.ప్రభుత్వ ఆదాయానికి కాపలాదారులుగా పనిచేస్తున్న తమకు కనీస వేతన భద్రత కూడా లేకపోవడం దురదృష్టకరమని వారు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని పెండింగ్ జీతాలను విడుదల చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని సెక్యూరిటీ గార్డులు వేడుకుంటున్నారు.

# నకిలీ పత్తి విత్తనాలపై ప్రత్యేక అవగాహన సదస్సు

### అనధికారిక విత్తనాల కొనుగోలు, అమ్మకాలపై కఠిన చర్యలు





**మంచిర్యాల, 20, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ పరిధిలో నకిలీ, అనధికారిక పత్తి విత్తనాల రవాణా, నిల్వ, అమ్మకం, కొనుగోళ్లను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ, రెవె న్యూ శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో కిష్టంపేట్ గ్రామంలో ప్రత్యే క అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఇన్స్పెక్టర్ బన్సీలాల్ మాట్లాడుతూ, రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల నుంచే పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీ మరియు అనధికారిక విత్తనాల వాడకం వల్ల దిగుబడులు తగ్గిపోవడంతో పాటు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశముందని తెలిపారు. విత్తనాలు కొను గోలు చేసే సమయంలో బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని, ప్యాకె ట్‌పై కంపెనీ పేరు, లాట్ నంబర్, గడువు తేదీ వంటి వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. అనుమానాస్పదంగా విత్తనాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సమీప వ్యవ సాయ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనధికారికంగా పత్తి విత్తనాలను నిల్వ చేయడం, రవాణా చేయడం, అమ్మకం నిర్వహించడం చట్టవిరుద్ధ మని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించా రు.రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తు న్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ అధికారులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా డ్రగ్గిస్టుల సమ్మె విజయవంతం

### మంచిర్యాల, కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూసివేత

### రోగుల భద్రత, ఫార్మసీ వ్యవస్థ రక్షణ కోసమే పోరాటమని సంఘాల స్పష్టం





**మంచిర్యాల, 29, మే (ప్రజాజ్యోతి):**దేశవ్యాప్తంగా బుధవారం డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్లు ఇచ్చిన ఒకరోజు సమ్మె పిలుపు మంచిర్యాల పట్టణంతో పాటు కోల్‌బెల్ట్ ప్రాంతమంతటా విజయవంతమైంది. ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాల ను నిరసిస్తూ చేపట్టిన ఈ సమ్మెలో మెడికల్ షాపుల యజమానులు, ఫార్మసిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్, శ్రీరాంపూర్, నస్పూర్, చెన్నూరు తదితర ప్రాంతాల్లో చాలా వరకు మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూసివేయడంతో సమ్మె ప్రభావం స్పష్టంగా కనిపించింది.డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలు పెరగడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ సూచనలు లేకుండానే మందులు అందుబాటులోకి రావడం, నకిలీ మందులు చొరబడే అవకాశాలు ఉండడం, గడువు ముగిసిన మందులు సరఫరా కావడం వంటి సమస్యలు తీవ్ర పరిణామా లకు దారితీస్తాయని అ న్నారు. ఫార్మసీ వ్యవస్థకు సంబంధించిన చట్టాలను పక్కన పెట్టి ఆన్‌లైన్ కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు స్థానిక మెడికల్ షాపులపైనే ఆధారపడుతున్నారని, అత్యవసర సమయాల్లో రాత్రింబవళ్లు సేవలు అందిస్తున్న ఫార్మసిస్టుల జీవనోపాధి కూడా ఆన్‌లైన్ విక్రయాల వల్ల దెబ్బతింటోం దని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న, మధ్య తరహా మెడికల్ దుకాణాలు మూతపడే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.సమ్మె కారణంగా కొంతమంది రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అత్యవసర మందుల కోసం కొన్ని ప్రాంతాల్లో పరిమిత స్థాయిలో సేవలు అందించారని తెలిసింది. ముందస్తుగా మందులు కొనుగోలు చేసుకోవాలని సంఘాలు ప్రజలకు సూచించడంతో పెద్దగా ఇబ్బందులు తలెత్తలేదని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆన్‌లైన్ మందుల విక్రయాల పై కఠిన నియంత్రణలు తీసుకురావాలని, లైసెన్స్ లేని విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రజల ఆరోగ్య భద్రత, ఫార్మసీ రంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించాయి.

# సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి యాజమాన్యం, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

**తీవ్రంగా నిరసిస్తూ అన్ని యూనియన్లను కలుపుకొని సమ్మె చేస్తాము**

**డాక్టర్ బి జనక్ ప్రసాద్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్,తెలంగాణా రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు మెంబెర్**




**మంచిర్యాల, 20 మే (ప్రజా జ్యోతి):** సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యలపై సింగరేణి యాజమాన్యం, తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ అన్ని యూనియన్లను కలుపుకొని సమ్మె చేస్తామని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ మరియు తెలంగాణా రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు మెంబెర్ డాక్టర్ బి జనక్ ప్రసాద్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించి సర్కులర్ జారీ చేసిందని తెలిపారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ బి జనక్ ప్రసాద్ మాట్లాడుతూ పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిలో ఉన్న మిగులు నిధులను కొల్లగొట్టిన వైనమే నేటి సింగరేణి సంస్థ ఆర్థిక సంక్షోభానికి ప్రధాన కారణమని విమర్శించారు. దీనివల్ల కొత్త గనుల ప్రారంభానికి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, అడ్డంకులు ఏర్పడ్డాయని తెలిపారు . కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎండీఆర్ యాక్ట్ విధానాల కారణం గా తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకు కేటాయించకుండా ప్రైవేటు పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్గాలు సుగమం చేసిందని ఆరోపించారు. సింగరేణి సంస్థలో కొత్త గనుల విస్తరణ కోసం ఐఎన్‌టీయూసీ చేసిన డిమాండ్ మేరకు యాజమాన్యం ప్రభుత్వంతో చర్చించి తొమ్మిది గనులను విస్తరించనున్నట్లు ప్రకటించడం ఐఎన్‌టీయూసీ పోరాట ఫలితమేనని అన్నారు. గనుల విస్తరణ ద్వారానే మిగులు కార్మికుల సమస్య పరిష్కారం, మెడికల్ ఇన్వాలిడేషన్ డిపెండెంట్లకు ఉద్యోగాల కల్పన, డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించడం సాధ్యమవుతుందని యాజమాన్యానికి, ప్రభుత్వానికి సూచించామని తెలిపారు. బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియలో సింగరేణి పాల్గొనేలా ప్రభుత్వంపైన, సింగరేణి యాజమాన్యంపైన చేసిన వత్తిడికి సానుకూలంగా స్పందించారన్నారు. ఐఎన్‌టీయూసీ కృషి ఫలితంగానే మెడికల్ బోర్డు పునరుద్ధరణ జరిగిందని, 370 మంది డిపెండెంట్లకు పోస్టింగ్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మెడికల్ బోర్డుకు హాజరైన కార్మికులకు పూర్తిస్థాయిలో ఇన్వాలిడేషన్ అమలు చేయాలని డిమాండ్ చేయడంతో యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకుందని తెలిపారు. సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యలపై యాజమాన్యం, ప్రభుత్వ మంత్రులు, సంబంధిత అధికారులతో హైదరాబాద్‌లో అనేకసార్లు సమావేశమై పరిస్థితులను వివరించి, మెమోరాండాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు ఎస్ నరసింహారెడ్డి, పి ధర్మపురి, సి త్యాగరాజన్, కాంపెల్లి సమ్మయ్య, జెట్టి శంకర్రావు లు పాల్గొన్నట్లు వివరించారు. కార్మికుల ప్రధాన డిమాండ్లలో సొంతింటి పథకాన్ని వెంటనే అమలు చేయడం, కార్మికుల అలవెన్సులపై కట్ చేసిన ఇన్‌కమ్ టాక్స్‌ను తిరిగి చెల్లించడం, మారుపేర్ల సమస్యకు సంబంధించిన కోర్టు కేసులు, విజిలెన్స్ కేసులను వెంటనే పరిష్కరించడం, మెరుగైన క్యాడర్ స్కీంను తక్షణమే అమలు చేయడం, యాక్టింగ్ విధుల్లో ఉన్న కార్మికులకు వెంటనే పదోన్నతు లు కల్పించడం, నూతన బదిలీ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించడం వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు. ఈనెల జూన్ నుంచి 12వ వేజ్ బోర్డు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో వేతన కమిటీ నియామకానికి కృషి చేస్తూ 12వ వేతన చర్చలు ప్రారంభించేందుకు ఐఎన్‌టీయూసీ యూనియన్ క్రియాశీలకంగా వ్యవహరి స్తోందన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనే ఐఎన్‌టీయూసీ ఏకైక లక్ష్యమని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం మరియు తెలంగాణ ప్రభుత్వంతో అవసరమైతే ఎంతటికైనా పోరాడతామని డాక్టర్ బి జనక్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్‌రావు, కలవేని శ్యామ్, గరిగస్వామి, పి తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, ఏ రవీందర్ రెడ్డి, సిహెచ్ అశోక్, ల్యాగల శ్రీనివాస్, ఐ తిరుపతిరెడ్డి, పి మల్లారెడ్డి, ఆర్ గోపాల్ రెడ్డి, మనోజ్, వి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ వెబ్ కౌన్సెలింగ్ అత్యంత పారదర్శకంగా నిర్వహణ



**మంచిర్యాల, 20, మే (ప్రజాజ్యోతి):** సీనియర్ చార్జెంట్ (ఎలక్ట్రికల్) / ఫోర్‌మెన్ ఇన్‌ఛార్జ్ (ఎలక్ట్రికల్) (ఎన్‌డీహెచ్) ఇంటర్-ఏరియా బదిలీలు మరియు నూతనంగా ఎంపికైన చార్జెంట్ (ఎలక్ట్రికల్), టీ అండ్ ఎస్ గ్రేడ్-బి పోస్టింగ్ ఎంపిక కోసం సింగరేణి సంస్థ నిర్వహించిన వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని అధికారులు తెలిపారు. సంస్థ వ్యాప్తంగా ఉన్న ఖాళీల భర్తీ, బదిలీల కోసం బుధవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఏడుగురు, మందమర్రి ఏరియా నుంచి ఐదుగురు, బెల్లంపల్లి (బీపీఏ) ఏరియా నుంచి ఒకరు చొప్పున మొత్తం 13 మందికి ఈ వెబ్ కౌన్సెలింగ్ ఏర్పాటు చేయగా, 12 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అత్యంత పారదర్శకంగా జరిగిన ఈ కౌన్సెలింగ్‌లో అభ్యర్థులు పూర్తిగా తమ వ్యక్తిగత నిర్ణయంతో ఆప్షన్లు ఎంపిక చేసుకున్నారు. హాజరైన 12 మంది అభ్యర్థుల్లో ఐదుగురు తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమకు అనుకూలమైన అవకాశం ఉన్న ఏరియాల్లో పోస్టింగ్‌లను ఎంచుకున్నారు. శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో జరిగిన వెబ్ కౌన్సెలింగ్‌ను శ్రీరాంపూర్ ఏరియా ఎస్వో టూ జీఎం ఎన్. సత్యనారాయణ, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, సీనియర్ పీఓ మురళి, ఐఈడీ ఇంజనీర్ సంగీత, సీనియర్ అసిస్టెంట్ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఇసుక ట్రాక్టర్ల బీభత్సం! అతివేగంతో వాహనదారుల్లో భయం!



**మంచిర్యాలరూరల్ మే20(ప్రజాజ్యోతి)** హాజీపూర్ మండల పరిధిలోని ఇసుక రీచ్‌ల నుండి సరఫరా అవుతున్న ఇసుక రవాణా ప్రస్తుతం వాహనదారుల ఆందోళనకు కారణమవుతోంది.మైనింగ్ శాఖ పర్యవేక్షణలో ఆన్‌లైన్ లోడ్ బుకింగ్ విధానంతో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నప్పటికీ, కొంతమంది ట్రాక్టర్ డ్రైవర్ల నిర్లక్ష్యపు డ్రైవింగ్ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తోంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం చలానాలు చెల్లించి,నిర్దేశిత మార్గాల్లోనే ఇసుక రవాణా కొనసాగుతున్నా, కొంతమంది డ్రైవర్లు రహదారులపై అతివేగంగా వాహనాలు నడపడం సాధారణంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు.ముఖ్యంగా గ్రామీణ రహదారుల పై వేగంగా దూసుకెళ్తున్న ఇసుక ట్రాక్టర్ల కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొంతమంది డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారనే ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం వాహనదారుల్లో నెలకొంది.పాఠశాలలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాక్టర్లు అదుపు లేకుండా వెళ్లడం మరింత ఆందోళన కలిగిస్తోంది.మంచిర్యాల పోలీసులు ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి,అతివేగంగా నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## డోడ్డిగూడలో ఘనంగా 'జనజాతీయ గరిమా ఉత్సవ్-2026'

**'జన్ భాగీదారి అభియాన్' కార్యక్రమం నిర్వహణ**




**ఆసిఫాబాద్ మే 20 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని డోడ్డిగూడ గ్రామపంచాయతీలో సర్పంచ్ మాడవి నాగోరావు, ఉప సర్పంచ్ దుర్గం భీంరావ్ ఆధ్వర్యంలో 'జనజాతీయ గరిమా ఉత్సవ్-2026'లో భాగంగా 'జన్ భాగీదారి అభియాన్' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమాదేవి, వైద్యాధికారి డా. సృజ, హేమంత్, రాఘవి, ఏఎన్ఎం గోదావరి, ఆశా వర్కర్ గోధుమయి, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గిరిజన సంక్షేమ పథకాలు, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 'సబ్‌కా ఘర్, సబ్‌కీ పహలీ' నినాదంతో అందరి భాగస్వామ్యం కోరారు.

# సహారా ఇండియా కార్యాలయం ముందు బాధితుల ఆందోళన

## కట్టిన డిపాజిట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్

**మంచిర్యాల, 20 మే (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి సహారా ఇండియా కార్యాలయం ముందు సహారా బాధితులు బుధవారం ఆందోళన చేపట్టారు. తాము కట్టిన, కాల పరిమితి దాటిపోయిన డిపాజిట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సహారా కార్యాలయంలోని సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, సహారా బాధితుడు గజ్జి వెంకటయ్య మాట్లాడుతూ, కష్టపడి పైసా పైసా పోగేసి సంపాదించిన లక్షలాది రూపాయలను సహారా సంస్థ ఏజెంట్ల మాయమాటలు నమ్మి సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, వయోవృద్ధులు, ఒంటరి మహిళలు, కూలీ నాలీ చేసుకునే మధ్యతరగతి ప్రజలు, చిరు వ్యాపారస్తులు సహారా ఇండియా సంస్థలో కోట్లాది రూపాయలను స్థిర నిక్షేపాల రూపంలో జమ చేశారని తెలిపారు. అయితే కాల పరిమితి ముగిసి మూడు నుంచి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా పాలసీలు మెచ్యూరిటీ పూర్తయిన లక్షలాది మంది సహారా బాధితులకు వారి డబ్బులు చెల్లించడంలో సహారా ఇండియా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సహారా ఇండియా సంస్థలో తాము డిపాజిట్ చేసిన డబ్బులను వెంటనే చెల్లించాలని,



లేని యెడల మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న సహారా ఇండియా కార్యాలయాల ముందు సహారా బాధితులు శాంతియుత ఆందోళన కార్యక్రమాలు నిర్వహించ డంతో పాటు ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేపడతామని హెచ్చరించారు. కోట్లాది మంది సహారా ఇండియా బాధితుల పక్షాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని కోరారు. అలాగే కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ లు సహారా బాధితుల సమస్యలపై వెంటనే స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు గజ్జెల వెంకటయ్య, సహారా బాధితులు వేముల కనకయ్య, దోవనపల్లి వెంకన్న, వేముల సతీష్ కుమార్, ఎం. రాజమౌళి, టీ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ మనుగడే లక్ష్యంగా ఉద్యోగులంతా కలిసికట్టుగా కృషి చేయాలి

## శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

## మూడవ రోజు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు

**మంచిర్యాల, మే 20 (ప్రజాజ్యోతి):** ఉద్యోగుల గైర్హాజరీ సంస్థకు ప్రధాన సమస్యగా మారిందని, కొందరు విధులకు హాజరు కాకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో ఉత్పత్తి సాధించలేకపోతున్నా మని సింగరేణి సంస్థ భవిష్యత్, మనుగడ కోసం ఉద్యోగులంతా సమిష్టిగా కృషి చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మూడవ రోజు నిర్వహించిన మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు మంచిర్యాల శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఆర్కే-5 భూగర్భ గని, ఆర్కే-ఎన్టీలో నిర్వహించారు .ఆర్కే-5 భూగర్భ గనిలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం మునిగంటి శ్రీనివాస్ సంస్థ వాస్తవ పరిస్థితులు, బహిరంగ మార్కెట్లో నెలకొన్న పోటీ, నాణ్యత ప్రమాణాల ప్రాధాన్యత వంటి అంశాలను ఉద్యోగులకు వివరించారు. ఉద్యోగుల గైర్హాజరీ సంస్థకు ప్రధాన సమస్యగా మారిందని, కొందరు విధులకు హాజరు కాకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో ఉత్పత్తి సాధించలేకపోతున్నామని ప్రతి ఉద్యోగి నిబద్ధతతో విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సింగరేణిలోనే ఆర్కే-5 గనికి ప్రత్యేక గుర్తింపు ఉందని, భూగర్భ గనుల్లో ఒకే ఏడాది 6 లక్షల 82 వేల టన్నుల ఉత్పత్తి సాధించిన ఘనత ఈ గనిదేనని గుర్తుచేశారు. గత ఏడాది 95 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకున్నామని, ఈసారి నూటికి నూరు శాతం లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. ఎస్ఆర్పీ-3 గనిలో టీం-1 ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సంస్థ ఆర్థిక పరిస్థితులు, గని పరిస్థితులు, ఉత్పత్తి, ఉత్పాదకత, యంత్రాల వినియోగం, నాణ్యత, రక్షణ, సంక్షేమ కార్యక్రమాలపై అధికారుల బృందం ఉద్యోగులకు అవగాహన కల్పించింది. ఉత్పత్తి, ఉత్పాదకతపై డీజీఎం (ఐఈడీ) రాజన్న, డ్రిల్స్ యంత్రాల వినియోగంపై ఏరియా ఇంజనీర్ రమణరావు, ఆర్థిక వ్యవహారాలు , లాభనష్టాలపై ఏజీఎం (ఫైనాన్స్)



సుమలత, నాణ్యత ప్రాధాన్యతపై హనుమాన్ గౌడ్, రక్షణపై ఏఎస్ఓ విజయ్ కుమార్, సంక్షేమంపై డీజీఎం (పర్సనల్) ఎస్ అనిల్ కుమా ర్లు వివరించారు. కొత్త ప్రాజెక్టులు రాకపోవడం, పాత గనులు మూతపడే పరిస్థితులు, ఇతర సంస్థల పోటీ తదితర సవాళ్లను ప్రస్తావిస్తూ సంస్థ భవిష్యత్ కోసం తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ కన్వీనర్, ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ దిశానిర్దేశం చేశా రు. గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోతుకూరి కొ మురయ్య ఉద్యోగులు గైర్హాజరీ తగ్గించుకుని క్రమం తప్పకుండా విధులకు హాజరై సంస్థ మనుగడకు సహకరించాలని కోరారు. మరో వైపు ఆర్కే-ఎన్టీ భూగర్భ గనిలో టీం-2 ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉత్పత్తి, ఉత్పాదకతపై ఈఈ (ఐఈడీ) సాయికిరణ్, డ్రిల్స్ మరియు యంత్రాల వినియోగంపై ప్రాజెక్ట్ ఇంజనీర్ కృష్ణారావు, ఆర్థిక స్థితిగతులపై డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ నరేష్, నాణ్యతపై అడిషనల్ మేనేజర్ మహేష్, భద్రతపై అడిషనల్ మేనేజర్ అమర్నాథ్, సంక్షేమ కార్యక్రమాలపై డీవై పీఎం రాజేష్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. సంస్థ ఎదుర్కొంటున్న సవాళు భవిష్యత్ కార్యాచరణపై కమిటీ కన్వీనర్, ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్ దిశానిర్దేశం చేయగా, జీఎం చర్చల ప్రతినిధి చంద్ర మోహన్ ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాల ని సూచించారు. కాగా, గురువారం టీం-1 ఆధ్వర్యంలో ఎస్ఆర్పీ ఓసీ, టీం-2 ఆధ్వర్యంలో ఎస్ఆర్పీ సీహెచ్పీలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# అదృశ్యమైన గల్ఫ్ కార్మికుడి కేసులో చొరవ చూపిన టీజీడబ్ల్యూడబ్ల్యూసీ







**జన్నారం,మే20 (ప్రజాజ్యోతి)** అబుదాబి విమానాశ్రయం నుంచి ఇంటికి తిరిగివస్తూ అదృశ్యమైన తెలంగాణ కార్మికుడి కేసులో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి చూపిన చొరవ అభినందనీయమని ప్రముఖులు కొనియాడారు. కుమార్తె వివాహానంతరం అప్పులతో, మెరుగైన జీవనం కోసం 26-జూలై-2026న యూఏఈ అబుదాబికి వెళ్లిన నిర్మల్ జిల్లా, కడం మండలం, కొత్త మాదిపాదగకు చెందిన మోకెనాపెల్లి రాజా తిరిగి వచ్చే క్రమంలో విమానాశ్రయం నుంచి అదృశ్యమయ్యారు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం అందలేదు. ఈ విషయంపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలజీ శ్రీనివాస్ ఫిర్యాదుతో దుబాయ్ శాఖ అధ్యక్షులు ఎరుకల రాజమౌళి గౌడ్కు సమాచారం చేరవేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లేడ భూమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగొండ తిరుపతి, జన్నారం మండల ప్రధాన కార్యదర్శి దుమ్మల ఎల్లయ్య చొరవతో కీలక సమాచారం సేకరించారు. కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీమ్ బాధిత కుటుంబాన్ని హైదరాబాద్లోని ప్రజావాణి కేంద్రానికి తీసుకెళ్లారు. గల్ఫ్ కార్మికుల యోగక్షేమాల కోసం సమితి చూపుతున్న దృఢ సంకల్పాన్ని నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజావాణి ఎన్నారై సెల్ ఆధ్వర్యంలో మహమ్మద్ అలీమ్ను ఘనంగా సత్కరించారు. ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' హెల్ప్ డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్లు మహ్మద్ బషీర్ అహ్మద్, కర్రి పద్మారాణి, భవాని శ్రీమాసారం పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత ప్రారంభ సభ ఏర్పాట్ల పరిశీలన

## పాల్గొన్న మంత్రి పొంగులేటి , ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, మే 20 (ప్రజాజ్యోతి):** జూన్ 2న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్న సందర్భంగా సిర్పూర్ కాగజ్నగర్లో నిర్వహించ నున్న బహిరంగ సభ స్థలాన్ని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావులతో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పరిశీలించారు. సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో వేదిక నిర్మాణం, పార్కింగ్, భద్రత, తాగునీరు, రవాణా, ఇతర మౌలిక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని నేతలు ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు, మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# " బటోగే తో మిటోగే" కార్మిక ఐక్యతే బలం

## ఇండియన్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ రామేంద్ర కుమార్






**మంచిర్యాల, 20, మే (ప్రజాజ్యోతి):** " బటోగే తో మీటోగే" కార్మిక ఐక్యతే బలమని, బొగ్గుగని కార్మికుల హక్కుల సాధన కోసం జరిగిన అనేక పోరాటాల్లో అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ఇండియన్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ రామేంద్ర కుమార్ అన్నారు. ఒడిస్సా రాష్ట్రంలోని పూరి పూరి నగరంలో బుధవారం ఇండియన్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ ఇండియన్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ 14వ జాతీయ మహాసభ ను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా అమరజీత్ కౌర్ అమర్‌జీత్ కౌర్, రామేంద్ర కుమార్ రామేంద్ర కుమార్ లు హాజరయ్యారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి నుంచి వాసిరెడ్డి సీతారామయ్య వాసిరెడ్డి సీతారామయ్య అధ్యక్షత వహించారు. ఈ సభను ఉద్దేశించి మాట్లాడిన ఇండియన్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ రామేంద్ర కుమార్ కార్యదర్శి నివేదికను సమర్పించారు. భవిష్యత్తులో బొగ్గుగని కార్మికులు తీవ్రమైన సవాళుఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిస్తూ "బటోగే తో మీటోగే" అనే హెచ్చరికను నాయకులకు, కార్మికులకు గుర్తుచేశారు. బొగ్గుగని కార్మికుల హక్కుల సాధన కోసం జరిగిన అనేక పోరాటాల్లో అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందనట్లు తెలిపారు. రాబోయే జేబీసీసీఐ సమావేశంలో 12వ వేతన బోర్డు సాధనలో కూడా ఏఐటీయూసీ ప్రధాన పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల రద్దు కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెలో ఏఐటీయూసీ విజయవంతమైన పోరాటం సాగించింద న్నారు. తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కార్మికులు ఐక్యంగా పోరాడి కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ఎమ్మెల్యేను గెలిపించుకున్నందుకు సభలో ప్రత్యేక అభినందనలు తెలిపారు. తెలంగాణలోని సింగరేణి కార్మికులను, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకత్వాన్ని ఇతర రాష్ట్రాల నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఏఐటీయూసీ నాయకులు నిరంతరం పోరాడాలని, యాజమాన్యాన్ని ప్రశ్నించడంలో ముందుండా లని పిలుపునిచ్చారు. నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా ఎర్రజెండా, ఏఐటీయూసీ యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. బొగ్గుగనుల్లో ఎర్రజెండా రెపరెపలాడితేనే కార్మికుల సంక్షేమం, హక్కులు శాశ్వతంగా పరిరక్షించబడతాయని స్పష్టం చేశారు. మహాసభలో వివిధ ఏరియాల నుంచి సుమారు 45 మంది కేంద్ర కమిటీ నాయకులు, బ్రాంచ్ కార్యదర్శులు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి కోల్ ఇండియా నాయకులు హాజరై జాతీయ మహాసభలను విజయవంతం చేశారు. ఈ సభలో ఎండి అక్బర్ అలీ, శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమనాథుని సుదర్శన్, దాసరి తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత హెచ్చరిక




**మంచిర్యాల, మే 20 (ప్రజాజ్యోతి):** గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్టం--1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, అడగడం చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడారు. జిల్లాలో పనిచేస్తున్న స్కానింగ్ కేంద్రాలు, స్త్రీ వైద్య నిపుణుల వద్ద ఉన్న స్కానింగ్ యంత్రాలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భేటీ బచావో-- భేటీ పడావో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గర్భిణీల పర్యవేక్షణ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాల తనిఖీలు, రికార్డుల నిర్వహణ, సి-సెక్షన్ ఆడిట్, మహిళా సంఘాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో లింగ నిర్ధారణ నిషేధ చట్టానికి సంబంధించిన పుస్తకాలు, స్కానింగ్ యంత్రాల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాల్లో అనవసర ఫోటోలు ఉండరాదని, గర్భిణులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అలాగే లింగ నిర్ధారణ నిషేధంపై అవగాహన పోస్టర్లు, ఆసుపత్రి సర్టిఫికెట్లు, సేవలకు సంబంధించిన రుసుముల వివరాలను గోడలపై ప్రదర్శించాలన్నారు. కొత్త స్కానింగ్ యంత్రాలు కొనుగోలు చేసే ముందు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని, పాత యంత్రాలను తొలగించాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. మూసివేసిన స్కానింగ్ కేంద్రాల్లోని పరికరాలను విక్రయించినట్లయితే వాటిని కొనుగోలు చేసిన వారి వివరాలు అందించాలని సూచించారు. జిల్లాలో భ్రూణ హత్యల నివారణకు కమిటీ సభ్యులంతా సహకరించాలని కోరారు. తనిఖీల సమయం లో లోపాలు గుర్తించిన కేంద్రాలకు మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అరుణశ్రీ, డా. శ్రీదేవి, డా. సుధాకర్, డా. అభినవ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డీపీఓ ప్రశాంతి, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ హారిక, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ విహార్ ప్రారంభోత్సవ గోడపత్రికల ఆవిష్కరణ

### 31న సగ్గాపూర్‌లో బుద్ధ విహార్ ప్రారంభం

### తరలిరావాలని బౌద్ధ సంఘం పిలుపు



**ఆసిఫాబాద్ మే 20 ప్రజా జ్యోతి** సగ్గాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బుద్ధ విహార్ ప్రారంభోత్సవానికి ఈ నెల 31న జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని భారతీయ బౌద్ధ సంఘం పిలుపునిచ్చింది. బుధవారంవాంకిడి మండల కేంద్రంలో ప్రారంభోత్సవానికి సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మనుల్కర్ మాట్లాడుతూ భధంత్ ధమ్మ ఘోష్ మేథా మహా థేరో చేతుల మీదుగా బుద్ధ విహార్ ప్రారంభం జరుగుతుందని తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షుడు దుర్గం సునీల్ కుమార్, నాయకులు దుర్గం దీపక్, భారత్, రావుజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీపీపిలో ఫైర్ మాక్ డ్రిల్



**జైపూర్, మే 20:** ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపి)లో బుధవారం ఫైర్ అండ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు.డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శాఖ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వై. గంగాధర్ రెడ్డి, చెన్నూరు డివిజన్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎస్. మురళీమోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జీఎం (పీసీఎస్ - ఓ అండ్ ఎం) ఎం. మదన్‌మోహన్ వారికి స్వాగతం పలికారు. ప్లాంట్‌లోని ఎల్‌డీఓ, హెచ్‌ఎఫ్‌ఓ ఆయిల్ స్టోరేజ్ ట్యాంకర్ల వద్ద అగ్ని ప్రమాదం సంభవించినట్లయితే తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను ఫైర్ అండ్ సేఫ్టీ బృందం మాక్ డ్రిల్ ద్వారా ప్రదర్శించారు. మంటలను అదుపు చేయడం, ప్రమాద ప్రాంతాన్ని ఖాళీ చేయించడం, గాయపడిన వారిని రక్షించడం వంటి అంశాలను ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా వై. గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో చిన్న నిర్లక్ష్యమే పెద్ద అగ్ని ప్రమాదాలకు దారితీయవచ్చని అన్నారు. కార్మికులు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్లాంట్‌లో భద్రతపై తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.జీఎం మదన్‌మోహన్ మాట్లాడుతూ ఫైర్ అండ్ సేఫ్టీ విభాగం సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. కార్మికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ, మాక్ డ్రిల్లుల ద్వారా అప్రమత్తత పెంచుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం కే. సూర్యనారాయణ రాజు, పవర్ మెక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, డీజీఎంలు సంతోష్ కుమార్, జనగామ శ్రీనివాస్, రాజేష్, సేఫ్టీ ఆఫీసర్లు పులి సురేష్, శ్రవణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఉపసర్పంచ్

కూలీలకు సూచనలు చేసిన వెంకట్రావు



**ఆసిఫాబాద్ మే 20 ప్రజా జ్యోతి** కుమురం భీం జిల్లా వాంకిడి మండలం నావేదరి గ్రామపంచాయతీ పరిధిలోని అర్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఉపసర్పంచ్ సెండే వెంకట్రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి ఉపాధి హామీ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యతను పరిశీలించారు. పనిస్థలంలో కూలీలకు తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఫస్ట్‌ఎయిడ్ కిట్‌ను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని, కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల వద్ద పోలీసు నిఘా



**రామకృష్ణాపూర్, మే 20(ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదిల్పేట్, పోన్నారం, గుడిపల్లి వెంకటాపూర్ వరి కొనుగోలు కేంద్రాలను ఎస్ఐ జె శ్రీధర్ బుధవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులను మోసం చేసే దళారీలపై కఠిన నిఘా ఉంచామని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు ఇవ్వాలని సూచించారు. రైతులు, ఐకేపీ సిబ్బంది, మిల్లర్ల సహకారంతో కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కు గాయాలు.



**జన్నారం,మే20(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద బైక్ అదుపుతప్పి కింద పడిపోవడంతో కానిస్టేబుల్ కోడిజుట్టు శ్రీనివాస్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. లక్షెటిపేట మండలం వెంకట్రావు పేటకు చెందిన శ్రీనివాస్ జన్నారం మండల కేంద్రంలో జరిగిన ఆయన బంధువుల శుభకార్యం కు హాజరై బైకు పై తిరిగి వెళుతుండగా పెట్రోల్ బంకు వద్ద అదుపుతప్పి పడిపోవడంతో తలకు మెడపై గాయాలు అయ్యాయి. విషయం తెలియగానే పోలీసులు లక్షెటిపేట ఆసుపత్రికి తరలించారు. కానిస్టేబుల్ శ్రీనివాస్ మంచిర్యాల డిసిపి భాస్కర్ వద్ద గన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు

## అమరవాది చెరువు పూడికతీత ప్రారంభం



**రామకృష్ణాపూర్, మే 20(ప్రజా జ్యోతి):** మంత్రి గడ్డం వివేక్ ఆదేశాలతో క్యాతన్‌పల్లి 5వ వార్డు అమరవాది చెరువు పూడికతీత పనులను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. రూ. 12.69 లక్షల సీఎస్ఆర్ నిధులతో 9200 క్యూబిక్ మీటర్ల పూడిక తొలగిస్తున్నారు. కౌన్సిలర్ దాముక శిరీష విజ్ఞప్తితో రెండో విడత పనులకు మంత్రి అనుమతులిప్పించారు. పనులు పూర్తయితే సాగునీటి సమస్య తీరి రైతులు, మత్స్యకారులకు ఊరట లభిస్తుందని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాముక శిరీష, పల్లె రాజు, బత్తుల వేణు, దాముక రమేష్, నూనె శ్రీనివాస్, పెద్దపల్లి ఉప్పలయ్య, సదానందం, ఎల్లేష్, రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వ్యాపారం గంజాయి సరాపరాలపై ఉక్కు పాదం మోపుతాం నిర్మల్ డీఎస్పి శ్రీనివాస్ హెచ్చరిక

ఖానాపూర్ పోలీసులను అభినందించిన ఎస్పీ జానకి షర్మిల



**ఖానాపూర్ మే 20 (ప్రజా జ్యోతి )**మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారం గంజాయి సాగు చేసి సరఫరా చేయడం లాంటి చర్యలపై ఉక్కు పాదం మోపుదామని నిర్మల్ డి.ఎస్.పి.శ్రీనివాస్ హెచ్చరించారు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని అక్రమంగా గంజాయిని సరఫరా చేస్తే సహించేది లేదన్నారు ఖానాపూర్ మండలంలోని రామిరెడ్డి పల్లె గ్రామం వద్ద బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్ పాశ్వాన్ అనే వ్యక్తి అక్రమంగా గంజాయి సరపర చేస్తున్నారని ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్ కు వచ్చిన రహస్య సమాచారం మేరకు పాశ్వాన్ను మంగళవారం పట్టుకోవడం జరిగిందన్నారు ఈ నేపథ్యంలో డిఎస్పి శ్రీనివాస్ సిఐ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తో కలిసి బుధవారం ఖానాపూర్ పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు నిందితుని వద్ద నుండి ఒక కిలో గంజాయి లభించిందని దాని విలువ 1లక్ష రూపాయల విలువ ఉంటుందని తెలిపారు నిందుతుని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని మరింత విచారణ జరుపుతున్నామన్నారు నిందితుడు బీహార్ నుండి గంజాయి తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఖానాపూర్ పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా సరపర చేస్తున్నారని అన్నారు నిందితుడి విచారణ ప్రక్రియ మొత్తం ఈ సాక్షా యాప్ ద్వారా వీడియో చిత్రీకరణ చేయడం జరిగిందని నిందితుడిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు, నిందుతున్ని కోర్టులో ప్రవేశపెట్టామని తెలిపారు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న సిఐ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తో పాటు ఖానాపూర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారని నిర్మల్ డిఎస్పి శ్రీనివాస్ తెలిపారు

## అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ అండ

53 మందికి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**ఆసిఫాబాద్ మే 20 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 53 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కోవ లక్ష్మి స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బడే నాగజ్యోతి, గోలేటి సర్పంచ్ అజ్మీరా బాబురావు, మాజీ సర్పంచ్ బానోత్ బలరాం నాయక్, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత నృత్యోత్సవంలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ





**మంచిర్యాల, 20,మే (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం నిర్వహించిన అఖిల భారత సంగీత నృత్యోత్సవం --2026లో మంచిర్యాల లక్ష్మీనగర్‌కు చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనలో విశేష ప్రతిభ కనబర్చా రు. వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న పోటీదారుల మధ్య శ్రీ చైతన్య విద్యార్థులు తమ అద్భుత నృత్యంతో ప్రేక్షకుల ను ఆకట్టు కుని "నాట్యమయూరి" అవార్డును అందుకున్నా రు. విద్యార్థుల ఈ విజయం పై పాఠశాల ఏజీఎం అరవింద్ రెడ్డి, పాఠశాల ప్రిన్సి పాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. విద్యా ర్థుల ప్రతిభ పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చిందన్నారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తు లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# జీవ వైవిధ్యంతోనే మానవ మనుగడ కొనసాగుతుంది

## ప్రకృతిమిత్ర వ్యవస్థాపకుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్

## విత్తన బంతులు చల్లుతూ.. మొక్కలు నాటుతూ..నీల్వాయిలో ఘనంగా జీవ వైవిధ్య సదస్సు





**మంచిర్యాల , 20, మే (ప్రజాజ్యోతి):** జీవ వైవిధ్యంతోనే మానవ మనుగడ కొనసాగు తుందని ప్రకృతిమిత్ర వ్యవస్థాపకుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ అన్నారు .అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం లోని నీల్వాయి గ్రామంలో బుధవారం "ప్రకృతిమిత్ర" పర్యావరణ, సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో వినూత్న" జీవ వైవిధ్య అవగాహన" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "విత్తన బంతులు చల్లుతూ.. మొక్కలు నాటుతూ.." అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రకృతిమిత్ర వ్యవస్థాపకుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నీల్వాయి సర్పంచ్ చెన్నూరు సమ్మయ్య, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొని జీవ వైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు అటవీ ప్రాంతాల్లోకి వెళ్లి విత్తన బంతులను వెదజల్లారు. నల్లరేగడి మట్టి, పేడ, వివిధ రకాల విత్తనాలతో తయారు చేసిన విత్తన బంతులను అడవుల్లో చల్లి ప్రకృతి పునరుద్ధరణకు తమ వంతు కృషి చేశారు. అలాగే ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి, మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, జీవ వైవిధ్యంతోనే మానవ మనుగడ కొనసాగు తుందని పేర్కొన్నారు. ప్రతి జీవి మరొక జీవిపై ఆధారపడి ఉండటం వల్లే ఆహార గొలుసు సమతుల్యంగా కొనసాగుతుందని తెలిపారు. ఒకప్పుడు జీవ వైవిధ్యానికి కేంద్రంగా ఉన్న వేమనపల్లి మండలంలోని నీల్వాయి, ప్రాణహిత పరివాహక ప్రాంత ప్రజలు అడవుల రక్షణలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు "ప్రకృతి మిత్రుడు" కావాలని కోరారు. సర్పంచ్ చెన్నూరు సమ్మయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలన కోసం ప్రతి ఇంటికి బట్ట సంచులు, త్వరలో స్టీల్ పాత్రలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం తన సొంత ఖర్చుతో వాటిని కొనుగోలు చేసి అందజేస్తానని తెలిపారు. నీల్వాయి అటవీ రేంజ్ అధికారి హఫీజుద్దీన్ మాట్లాడుతూ ఈ ప్రాంత అటవీ సంపద ఎన్నో ఏళ్లుగా జీవ వైవిధ్యానికి నిలయంగా ఉందని, దీనిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎంపీడీవో కుమారస్వామి, మండల పంచాయతీ అధికారి వెంకటేష్ మాట్లాడు తూ మండలంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఇంట్లో కనీసం ఒక మొక్క పెంచేలా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని తెలిపారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ మాట్లాడుతూ, అడవులు ఆరోగ్యంగా ఉంటేనే మనుషులు, జంతువులు, పక్షులు జీవ వైవిధ్యాన్ని కొనసాగించగలవన్నారు. నీల్వాయి రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం అటవీ ప్రాంతంలో విత్తన బంతులను చల్లారు. ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన జీవ వైవిధ్య వారోత్సవ కార్యక్రమాలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమంలో ప్రకృతిమిత్ర సభ్యులు, అటవీ శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

## జూన్ 2న సీఎం చేతుల మీదుగా లాంచ్: మంత్రి పొంగులేటి



**ఆసిఫాబాద్ మే 20 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లాంచ్ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో బుధవారం కాగజ్‌నగర్ మండలం దాదానగర్, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న సభాస్థలిని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ కె.హరిత, ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో కలిసి మంత్రి పొంగులేటి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 1.20 లక్షల ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. జూన్ నాటికి 2.35 లక్షల ఇళ్లు పూర్తవుతాయన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఆర్భాటాలకే పరిమితమైందని, ప్రజా ప్రభుత్వం ఏడాదిలోపే 4 లక్షల ఇళ్లకు రూ.22,700 కోట్లతో శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా రూ.5 లక్షలు ఖాతాలో జమ చేస్తామన్నారు. మొదటి, రెండో విడతలతోనే కాకుండా అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. జూన్ 2న కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరగనున్న సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# విద్యుత్ స్తంభాల కోసం కౌన్సిలర్ చొరవ సర్వే చేసిన విద్యుత్ ఏఈ



**ఆసిఫాబాద్ మే 20 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మున్సిపాలిటీలోని జనక్కపూర్ 1వ వార్డులో విద్యుత్ స్తంభాలు లేక స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ జాడి వినోద్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ ఏఈని వార్డుకు పిలిపించి సర్వే చేయించారు. బుధవారం ఏఈ వార్డులో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. స్తంభాలు లేని ప్రాంతాలను స్వయంగా పరిశీలించి గుర్తించారు. వీలైనంత త్వరగా ప్రతిపాదనలు సిద్ధం చేసి కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని ఏఈ హామీ ఇచ్చారు. కౌన్సిలర్ వినోద్ కృషితో తమ సమస్య తీరనుందని వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# సమాజ సేవలో ఆదర్శం: 30 ఏళ్లుగా ఊరి దాహం తీరుస్తున్న కుటుంబం



**సోనాల, మే 20 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలోని స్థానిక పాత బస్తి వద్ద 30 సంవత్సరాలుగా దాదాపు 300 కుటుంబాల కు బోరుకు ఇరువైపులా పైపులైన్ ద్వారా జంక్షన్ల వద్ద 20 కి పై గా నల్ల కలెక్షన్ ఇచ్చి మంచినీరు అందిస్తూ, ప్రతిరోజు ఉదయం 6 గంటలకి బోరును స్టార్ట్ చేసి దాదాపు 3 గంటలు, అలాగే సాయంత్రం మళ్లీ మూడు గంటలు ఇలా 30 సంవత్సరాలుగా సేవలందించడం అంటే చాలా గొప్ప విషయమే... ఈరోజులలో మూడు రోజులు నీళ్లు ఇస్తేనే ఓర్చుకోలేని కుటుంబాలు ఉన్నాయి, మరి అలాంటిది 30 సంవత్సరాలుగా మంచినీళ్లు సరఫరా చేస్తున్నారు. ఇట్టి సేవలందిస్తున్న వసంత్ రావు సూర్యని గ్రామస్తులు అభినందిస్తున్నారు. వసంత్ రావు సూర్య మాట్లాడుతూ, దాదాపు 30 సంవత్సరాలుగా మా ఇంట్లో ఉన్న బోరు బావిలో నీళ్లు అధికంగా ఉండడంతో చుట్టుపక్కల కుటుంబాలకు కూడా మంచినీళ్లు అందించాలని 30 సంవత్సరాల క్రితం ఆలోచన రావడం, గ్రామ అభివృద్ధి, గ్రామ పంచాయతీ, గ్రామస్తుల కోరిక మేరకు మంచినీళ్లు అందిస్తున్నామని మంచినీళ్లు అందించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## ఆన్లైన్లో ఔషధ విక్రయాలను నిలిపివేయాలి



**సారంగాపూర్, మే 20,ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఆల్ ఇండియా కెమిస్ట్రీ అండ్ డ్రగ్స్ సంఘం పిలుపుమేరకు బుధవారము మెడికల్ షాపులను మండల స్థాయిలో అన్ని గ్రామాలలోనూ మెడికల్ షాప్ లు మూసి వేశారు. మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి గంగాధర్ మాట్లాడుతూ ఏదైతే ఆన్లైన్ లో ఔషధాలను విక్రయం చేయడం జరుగుతుందో దానిని నిలిపివేయాలని నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల దుకాణదారులందరము మూసివేయడం జరిగింది. ఆన్లైన్లో విక్రయించడం ద్వారా తమ దుకాణా దారుణలము నష్టపోవడం జరుగుతుందని అన్నారు. ఎంతో పెట్టుబడి పెట్టి దుకాణాలను నిర్వహించడం జరుగుతుందని దీనితో తమ కుటుంబాలు పోషణ భారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మహేష్, కోశాధికారి పొల్ద గణేష్,గౌరవాధ్యక్షులు సాయన్న,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మోటార్ దొంగల అరెస్ట్

### సిఐ సిహెచ్ అజయ్ కుమార్ వెల్లడి




**ఖానాపూర్ మే 20( ప్రజా జ్యోతి )**కడెం మండలంలో గత కొన్ని రోజులుగా వ్యవసాయ బావుల వద్ద మోటార్లను ఎత్తుకెళ్తున్న దొంగను పట్టుకున్నట్లు ఖానాపూర్ సిఐ సిహెచ్ అజయ్ తెలిపారు. బుధవారం సాయంత్రం కడెం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు కడెం మండలం పెద్ద బెల్లాల్ గ్రామానికి చెందిన మైస రాజకుమార్, పాత మద్దిపడగ గ్రామానికి చెందిన విజిగిరి పుష్ప యొక్క వ్యవసాయ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు కడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు పోలీసుల విచారణలో భాగంగా నేరస్తుడు కొత్త మద్దిపడగ గ్రామానికి చెందిన ఎలుకలపాట గంగారం గా గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా, నిందితుడు 4 మోటార్లను ఎత్తుకెళ్లినట్లు ఒప్పుకొన్నారని నిందితుని వద్ద ఉన్న నాలుగు వ్యవసాయ బావి మోటార్లను అదుపులోకి తీసుకొని మోటార్లను సీజ్ చేసి బాధితులకు అప్పజెప్పనున్నట్లు సిఐ అజయ్ కుమార్ పేర్కొన్నారు. వరస నేరాలకు పాల్పడుతున్నట్లు నిందితుడు ఒప్పుకున్న నేపథ్యంలో కేసు నమోదు చేసి నిందితున్నీ బుధవారం రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలిపారు. దొంగతనాలకు, ఏలాంటి నేరాలకు పాల్పడిన చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సిఐ అజయ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సాయి కిరణ్, రాహుల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధారి వనంలో హెరిటేజ్ వాక్....

### యువ నాయకత్వ సదస్సుతో ఉత్సాహంగా ప్రజాపాలన కార్యక్రమాలు






**మంచిర్యాల , 20, మే (ప్రజాజ్యోతి):**దతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచిర్యాల జిల్లాలో పర్యాటక మరియు యువజన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. యువతలో చైతన్యం, నాయకత్వ లక్షణాలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే దిశగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గాంధారి వనంలో నిర్వహించిన హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. విద్యార్థులు, యువత, అధికారులు, పర్యాటకాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గాంధారి వనం యొక్క ప్రకృతి సౌందర్యం, చారిత్రక ప్రాధాన్యం, పర్యాటక అవకాశాలపై పాల్గొనేవారికి అధికారులు వివరించారు. హెరిటేజ్ వాక్ ద్వారా వారసత్వ పరిరక్షణతో పాటు పర్యావరణ సంరక్షణ, పర్యాటకాభివృద్ధిపై యువతలో అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. గాంధారి వనం మంచిర్యాల జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో ఇది ప్రముఖ ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇక ఎ టి సి మంచిర్యాలలో నిర్వహించిన యువ నాయకత్వ సదస్సు ఘనంగా జరిగింది. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన యువ ప్రతినిధులు యువ పార్లమెంట్, చర్చా కార్యక్రమాల్లో పాల్గొని నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. క్రీడల ద్వారా యువశక్తి పెంపొందించడం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, సమాజ నిర్మాణంలో యువత పాత్ర వంటి అంశాలపై చర్చలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా అధికారులు మాట్లాడుతూ యువత సమగ్ర అభివృద్ధికి, పర్యాటక రంగ ప్రోత్సాహానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో యువత భాగస్వామ్యం కీలకమని తెలిపారు .

# పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం కోసం శిక్షణ శిబిరం

### తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ శ్రేణుల సిద్ధం

### బీజేపీ జిల్లా నాయకులు





**మంచిర్యాల, 20, మే (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసే లక్ష్యంతో బీజేపీ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రశిక్షణ శిబిరం బుధవారం జిల్లా కేంద్రంలోని హోటల్ సుచిత్ర ఇన్లో ప్రారంభమైంది. జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, సీనియర్ నాయకులు గోనె శ్యామ్ సుందర్ రావు లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ , నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం సూచనల మేరకు పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయడం కోసం ఇటువంటి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు రాజకీయ అవగాహన, సంస్థాగత పటిష్టత, ప్రజా సమస్యలపై స్పందన, సోషల్ మీడియా వినియోగం, ఎన్నికల వ్యూహాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు .పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, ప్రతి కార్యకర్త పార్టీ కోసం సమర్థవంతంగా పని చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, గోనె శ్యామ్ సుందర్ రావు, జిల్లా శిక్షణ ప్రభారి యుగేందర్, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో ఇందిరమ్మ పండుగకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక





## రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**మంచిర్యాల, 20,మే (ప్రజా జ్యోతి):**జూన్ 2న ఉమ్మడి జిల్లాలో నిర్వహించనున్న ఇందిరమ్మ పండుగ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటారని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాల ప్రదేశాలను బుధవారం రాష్ట్ర అబ్కారీ, మధ్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, కె.హరిత, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నిరుపేదలకు సొంత గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే అనేక మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించామని, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న జరిగే ఇందిరమ్మ పండుగలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇంటి పెద్దగా గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. అలాగే ప్రజలకు చేరువలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్య సేవలను మరింత విస్తరించడం జరుగుతోందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండో విడతలో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇండ్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

## ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్







**ఆదిలాబాద్ బ్యూరో, మే 20 (ప్రజా జ్యోతి)**మారుమూల ప్రాంతం గిరిజన గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత విస్తోందని, ఈ అవకాశాన్ని స ద్వినియోగం చేసుకోవాలని ఐ టీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరంద్ అన్నారు. కేంద్రంలో ప్రభుత్వం చేపడుతున్న "జన్ భాగిదారి అభియాన్ -- సబ్సే దూర్ సబ్సేప హలే" కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరంద్ కార్యాలయం ప్రాంగణంలోని హరితవనంలో ఇప్ప మొక్కను నాటారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మంద మకరంద్ మాట్లాడు తూ, కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గిరిజనుల సంక్షేమం, వారి జీవన ప్రమాణాల మెరుగుదల, విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో అభివృద్ధి సాధించేం దుకు అనేక సంక్షేమ కార్యక్ర మాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. "జన్ భాగిదారి అభియాన్ -- సబ్సే దూర్ సబ్సే పహలే" కార్యక్ర మం ద్వారా దూర ప్రాంత గిరి జనులకు ప్రభుత్వ పథకాల ను చేరవేసే లక్ష్యంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెట్ల పెం పకం ద్వారా ప్రకృతి సమతౌ ల్యం కాపాడబడుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఇప్ప చెట్టు గిరిజన సంస్కృతి తో ముడిపడి ఉండటమే కా కుండా ఔషధ, ఆర్థిక పరమైన ప్రాధాన్యత కూడా కలిగి ఉందని వివరించారు. గిరిజన ప్రాం తాల్లో పచ్చదనం పెంపొందిం చేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఐటిడిఏ అధికారు లు, సిబ్బంది, గిరిజన సంక్షేమ శాఖ ప్రతినిధులు, స్థానిక ప్ర జాప్రతినిధులు, యువత, గిరి జనులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమం అనంతరం హరితవనం అభివృద్ధికి అవసరమైన చర్య లపై అధికారులు చర్చించారు.

## 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా బాలికలకు ఆరోగ్య పరీక్షలు



**మంచిర్యాల, 20,మే (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని 11 వ డివిజన్ లోగల సాయి కుంటలోని బస్తీ దవాఖానలో 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల బరువు, ఎత్తు, రక్తంలో షుగర్ స్థాయిలు తదితర పరీక్షలు నిర్వహించి, ఎత్తుకు తగ్గ బరువు ఉన్నారా లేదా అనే అంశాలను వైద్య సిబ్బంది పరిశీలించారు. అలాగే రక్త నమూనాలను సేకరించి ఆరోగ్య పరిస్థితులను అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీడీ సుభాష్, 11వ డివిజన్ కార్పొరేటర్ సుధామల్ల హరికృష్ణ మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోషకాహారంతో పాటు డ్రైఫ్రూట్స్ వంటి ఆహార పదార్థాలను తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమన్, టీఎంసీ చంద్రయ్య, సీఓ అరుణ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో బాలికలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

## ఖానాపూర్లో మెడికల్ షాపుల బంద్ విజయవంతం

### అపోలో, మెడవిన్, మద్దతు పట్ల అసోసియేషన్ హర్షం







**ఖానాపూర్ మే 20( ప్రజా జ్యోతి )** ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు బుధవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో మెడికల్ షాపుల బంద్ విజయవంతం అయ్యింది పట్టణంతోపాటు మండలంలొ గల మెడికల్ షాపులన్నీ బంద్ చేసి మద్దతు పలికారు. ఆన్లైన్లో మందులవిక్రయాల వల్ల లక్షల రూపాయలు వెచ్చించి షాపులు నడుపుతున్న యజమాన్యానికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని ఖానాపూర్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు కుమారం రామానుజ చారి (డాక్టర్ రాము) అన్నారు ఈ బందులో అపోలో, మెడివిన్ లాంటి వాళ్ళ మద్దతు పలకడం హర్షనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి శనిగారపు రాజేంద్రప్రసాద్ వివిధ మెడికల్ షాపుల యజమానులు రాజేశ్వర్, శ్రీనివాస్,రాజ్ కుమార్ వంశీ లతోపాటు మణికంఠ తదితరులు పాల్గొన్నారు ఇప్పటికైనా మెడికల్ షాపులు నిర్వహిస్తున్న వారి కష్టనష్టాల్ని బేరెజు చేసుకొని న్యాయం జరిగేలా చూడాలని మెడికల్ యజమానులు బందు సందర్భంగా కోరారు. బందుపట్ల ప్రజలకు జరిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు మెడికల్ యాజమాన్యం అన్నారు

## కుంటాలకు 'పల్లె వెలుగు' గ్రామస్తుల సంబరం

--బస్సు డ్రైవర్, కండక్టర్‌కు ఘన సన్మానం




**నేరడిగొండ, మే 20 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామానికి ఎట్టకేలకు ఆర్టీసీ 'పల్లె వెలుగు' బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. గ్రామానికి తొలిసారిగా బస్సు రావడంతో గ్రామస్తులు, యువత హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న బస్సు డ్రైవర్, కండక్టర్‌లను గ్రామ సర్పంచ్ రాథోడ్ సావిత్ర బాయి, ఉప సర్పంచ్ సరిత, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యూత్ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి, దశాబ్దాల కలను నెరవేర్చిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు సర్పంచ్ రాథోడ్ సావిత్ర బాయి మరియు గ్రామస్థులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. బస్సు సౌకర్యం ద్వారా విద్యార్థులకు, ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలగిపోతాయని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ సంతకాలతో రూ.12 ల క్షల అక్రమ నగదు బదిలీ కేసు లో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష

**ఉట్నూర్ జే ఎఫ్ సీ ఎం న్యాయమూర్తి పి. మౌనిక తీర్పు**

**మోసం, నకిలీ పత్రాల తయారీ కేసులో నిందితులకు కారాగార శిక్షతో పాటు జరిమానా విధింపు**

**ఐటీడీఏ సొమ్మును వాడుకున్న నిందితులు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 20, (ప్రజా జ్యోతి)** ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో 20 17 సంవత్సరంలో నమోదైన క్రైం నం.61/2017, సీసీ నం.393/2021 కేసులో ఉట్నూర్ జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి పి. మౌనిక బుదవారం తీర్పు వెలువరించారు. ఫిర్యాదుదారు జాధవ్ గోవింద్‌రావు ఫిర్యాదు మేరకు, ఐటిడిఏ ఉట్నూర్ పరిధిలో నిరుద్యోగ యువత శిక్షణల కోసం వినియోగించే ఈజీఎంఎం బడ్జెట్ నిధుల నుంచి నకిలీ సంతకాలతో వౌచర్లు తయారు చేసి వివిధ ఖాతాలకు మొత్తం రూ.12 ల క్షలు అక్రమంగా బదిలీ చేసి నట్లు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితులు కిని మొల శ్రీనివాస్ (26 సంవత్సరాలు), పెందూర్ జాలీమ్ (25 సంవత్స రాలు), ఇద్దరూ ఇచ్చోడ నివాసులు ఫిర్యాదు దారుడి సంతకాలను ఫోర్జరీ చేసి అక్రమంగా నగదు బదిలీ చేసినట్లు రుజువైంది. ఈ కేసులో కోర్టు డ్యూటీ అధికారి 16 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా, పీపీ ఎం. మౌనిక స మర్థవంతంగా వాదనలు విని పించగా న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడుకి నిమొల శ్రీనివాస్‌కు 2 సంవత్సరాల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.300 జరిమానా విధించగా మరో నిందితుడు పెందూర్ జాలీమ్‌కు 1 సంవత్సరం సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.300 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు లో ఏ-1 నిందితుడు మృతి చెందినట్లు తెలిపారు. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చే సి, కోర్టులో పటిష్టమైన ఆధా రాలు సమర్పించిన ఉట్నూర్ పోలీస్ అధికారుల ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తాం

**ఏ ఒక్క నిజమైన ఓటరు తమ ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు**

**గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తరుపున బిఎల్ఎ లను నియమించాలి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 20 ,( ప్రజాజ్యోతి ).** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపడతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో చేపట్టనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ వివరాలను సమగ్రంగా వివరించారు. జూన్ 25 వ తేదీ నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని అన్నారు. బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ లు) ఓటర్ల వివరాలకు సంబంధించి ఇంటింటికి ఎన్యూమరేషన్ ఫారంలు ఇస్తారని అన్నారు. ఓటర్లు నింపిన వివరాలతో కూడిన ఎన్యూమరేషన్ ఫారంలు జూలై 24 తేదీ వరకు తిరిగి తీసుకుంటారు అని వివరించారు. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారంలు ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో కూడా సమర్పించవచ్చునన్నారు. వివరాల పరిశీలన తర్వాత, ఎస్ఐఆర్ కి సంబంధించి, జూలై 31 వ తేదీన డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ జాబితాను ప్రచురిస్తామని చెప్పారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ లో ఓటరు పేరు లేకపోతే తగిన ఆధారాలతో సంబంధిత ఫామ్ లను నింపి, ధ్రువీకరణ (డిక్లరేషన్) తో ఈఆర్ఓ లను సంప్రదించవచ్చునని చెప్పారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తెలుపవచ్చునని స్పష్టం చేశారు. వివరాల పరిశీలన తర్వాత, అక్టోబర్ ఒకటవ తేదీన తుది ఎలక్టోరల్ రోల్ జాబితా ప్రదర్శిస్తామని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణకు సంబంధించి ప్రతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ తరుపున బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఎ) లను నియమించాలని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా, పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు నియోజకవర్గ, మండల, గ్రామీణ స్థాయిలలో సమావేశాలు నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్ లు, అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏఈఆర్ఓ లు ఎస్ఐఆర్ ప్రక్రియను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఖానాపూర్ ఈఆర్ఓ గంగాధర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్‌లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో డీలర్లు బాధ్యతగా వ్యవహరించాలి





**రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి**

**రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు**

**బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 20, (ప్రజా జ్యోతి)** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో డీలర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర విత్తన అభి వృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన డీలర్ల అవగాహన సదస్సుకు సంస్థ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ద్వారా దిగుబడులు పెరుగుతాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటిస్తూ డీలర్లు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఆదిలాబా ద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ప్రతి డీలర్ బాధ్యత అని అన్నారు. రైతులు మోస పో కుండా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం విత్తనాల విక్రయాలు జరగాలని సూచించారు. విత్తనాల నాణ్యత వి షయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా అధికారులు క ట్టుదిట్టమైన పర్యవేక్షణ చేప ట్టాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చ ర్యలు తీసుకుంటోందని, వాటిని రైతులకు చేరవేయడంలో డీలర్లు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ శాఖ అ ధికారులు, విత్తన డీలర్లు, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని ఆదివాసులు ప్రశ్నిస్తే నక్షలైట్లు అని ముద్ర వేసి ఆదివాసుల గొంతు నొక్కేస్తున్నారు

### ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ కు సుమ్ ఆలం

### గిరిజనులు అన్ని రంగాల్లో ముందుండాలి డీసీసీ అధ్యక్షుడు డా నరేష్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో, మే 20, (ప్రజా జ్యోతి)** మారుమూల గ్రామీణ అటవీ ప్రాంతంలో ఉంటున్న ఆదివా సి గిరిజనులు వారు ఎదుర్కొంటున్న సమస్యల పై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తే నక్సలైట్లు అని ముద్ర వేస్తూ వారిని అణిచివేస్తున్నారని ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ కుసుంఆలం ఆరోపించారు. లీడర్ షిప్ డెవలప్మెంట్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్న ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ కుసుమ్ ఆలం బుధవారం అదిలాబాద్ జిల్లా సాత్నాల మండలంలోని పలైతండా గ్రామంలో నిర్వహించిన కా ర్యక్రమంలో ఆమె పాల్గొని ఆదివాసీ గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆదివాసీల సమస్యల పట్ల, సంస్కృతి సంప్రదాయాలు, హక్కులు కాపాడటం పై ప్రత్యేక ద్రుష్టి సారిస్తున్నారని, అందులో భాగం గా నేను ఇక్కడికి వచ్చానని తెలిపారు. కేంద్రంలో ని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ముఖ్యంగా ఆదివాసి గిరిజ నులు ఎక్కువ లబ్ది పొందే ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకా న్ని తూట్లు పొడిచి వీబీ రామ్ జి కొత్త చట్టాన్ని తెచ్చి వారి ఉ పాధి అవకాశాలను దెబ్బ తీ స్తున్నారని వాపోయారు. గతంలో పేదలకు ఇళ్ల స్థలాలు పంచిన గిరిజనులకు పోడు భూములకి పట్టాలు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆమె తెలిపారు, ఇక్కడ గిరిజ నులకు ఉన్నత విద్య అందు బాటులోకి తీసుకురావడం కోసం ఆదిలాబాద్ లో యూని వర్సిటీ కోసం హై కమాండ్ తో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆదివాసీ గిరిజనులు చదువుకుని తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వే సి అణిచి వేస్తున్నారని ఆమె తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ మాట్లాడుతూ గతంలో ఇందిరాగాంధీ ఆదివాసుల సంక్షే మం కోసం భూములు పంచి పట్టాలు ఇచ్చిన చరిత్ర ఉందని, గిరిజన ఆదివాసీలు బాగా చదువుకొని అన్ని రంగాల్లో ముందుండాలని, రాజకీయా లలో ప్రవేశించి ప్రశ్నించే హ



క్కును పునికిపుచ్చుకోవాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలో ని బీజేపీ ప్రభుత్వం మత తత్వ రాజకీయాల ఉచ్చులో పడొద్దని, గతంలో పరిపాలించి న బి ఆర్ఎస్ ప్రభుత్వం గిరి జనుల ఎస్సీ ఉ ఎస్ టి స బ్ ప్లాన్ నిధులు కే టాయించ కుండా ఆదివాసీలను సంక్షే మాన్ని పక్కన పెట్టిందని అయన అగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు నేరవేర్చుకుంటూ రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, త్వరలోనే కొత్త పింఛన్లు ప్రా రంభిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్ర మంలో వారితోపాటు టిపిసిసి మాజీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ సెద్మకి ఆనంద్‌రావు, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్, మాధ వ్ పటేల్, జిల్లా కాంగ్రెస్ జనర ల్ సెక్రెటరీ బండి దేవదాస్‌చారి, గౌలి సంజయ్, ఉయకే అనసూయ, తులసి రామ్, జిల్లా కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపల్లీ శ్రీధర్, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు దౌలత్ రావు, సిరికొండ మండల అ ధ్యక్షులు ఇమామ్, సాత్నాల మండల అధ్యక్షులు కినక బా పు రావు, ఆదిలాబాద్ మండల్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సాంగ్వి గ్రామ సర్పంచ్ నగేష్, జమిని సర్పంచ్ ఇస్తారి, సుందరగిరి ఉప సర్పంచ్ గౌతమ్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ లలో మాదిగలకు అన్యాయం

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 20, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటిం చిన మండల కమిటీలలో మా దిగలకు పూర్తిగా అన్యాయం చేసిందని, ఎక్కడ కూడా మాదిగలను కమిటీల లో చేర్చుకోలేదని, పదవులు ఇవ్వలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షు డు మల్లేష్ మాదిగ ఆరోపిం చారు. కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఏమి ద్రోహం చేశారని మండల మండల కమిటీలలో అవకాశం ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. బుధవారం జిల్లా కేంద్రంలో స్థానిక ప్రింట్ మీడి యా ప్రెస్ క్లబ్ లోఎమ్మార్పీ ఎస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూఇటీవల ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 23 మండ లాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను ప్రకటించడం జరిగిందని, అందులో మాది గలకు ఒకరికి కూడా అవకాశాన్ని కల్పించక పోవడం శోచనీయం అన్నారు. ఇటీవల 202 4 గణాంకాల ప్రకారం రాష్ట్ర, జిల్లా జనాభాలో అత్యధిక జ నసంఖ్య గల ఏకైక కులం మా దిగలు, మరి ఇలాంటి మెజార్టీ మాదిగలకు అవకాశం కల్పిం చకుండా సామాజిక న్యాయ మనే ముసుగులో బడుగు బ లహీన వర్గాల మేలు చేసే పా ర్టీ అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ జిల్లా రాష్ట్ర, పెద్ద లు మాదిగలకు ప్రాధాన్యత ఎందుకు ఇవ్వలేదో సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశా రు. ఇకనైనా తక్షణమే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవు ల్లో, నామినేటెడ్ పోస్టుల్లో ఇతర అవకాశాలను కల్పించక పోతే మాదిగలను మరింత దూరం పెడుతూ అన్యాయం చేసినట్లు అవుతుందని, ఈ సందర్భంలో జిల్లా వ్యాప్తంగా మాదిగల తిరుగుబాటు తమ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీని నిలదీస్తూ భవిష్యత్తు కార్యచ రణ ద్వారా మా నిరసనను సమాజం ముందు ఎండగడు తూ మాదిగల పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరికి తగిన గుణపా ఠం తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ నాయకులు కడదారపు భూ మన్న మాదిగ, చందాల అశో క్, తాళ్లపల్లి పోచన్న టౌన్ నా యకులు దుర్ల అనిల్, రాచర్ల శరత్, పెంటపర్తి స్వామి, దుర్ల రాము, ఉప్పరీ సాయి తదిత రులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



**సారంగాపూర్, మే 20,ప్రజా జ్యోతి** గోపాల్ పేట్ గ్రామానికి చెందిన నీలి రమేష్, వయస్సు : 50 సం, కొత్తగా ఇల్లు నిర్మిస్తున్నాడు,గత కొన్ని రోజుల నుండి ఇంటి నిర్మాణానికి డబ్బులు అవసరం అని దిగులుతో ఉంటున్నాడని ఆర్థిక సమస్యలతో ఇంటి నుండి పొలానికి వెళ్తున్న అని చెప్పి వెళ్లి పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడని మృతుడి కొడుకు ప్రశాంత్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహమును నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించమని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## ఆనారోగ్య సమస్యలతో ఒకరు మృతి



**సారంగాపూర్, మే 20,ప్రజా జ్యోతి** మలక్ చించొలి గ్రామానికి చెందిన సింగరెడ్డి లక్ష్మి వయస్సు 55, గత 3 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి అప్పటి నుండి ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ వాకర్ సహాయంతో నడుస్తుంది. జీవితం పైన విరక్తి చెంది సాయంత్రం స్వర్ణ వాగులో దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతురాలి భర్త భోజన్న దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహమును నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి తరలించడం జరిగిందని మృతురాలికి ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## పేదింటి పెళ్లికి ఊరి పెద్దల అండ

**-రూ" 30 వేల ఆర్థిక సహాయం**



**నేరడిగొండ, మే 20 (ప్రజాజ్యోతి):**కష్టాల్లో ఉన్న తోటి గ్రామస్తులను ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందే ఉంటామని నేరడిగొండ మండలంలోని రోల్ మామడ గ్రామస్తులు మరోసారి నిరూపించారు. గ్రామానికి చెందిన మాడవి సుశీల - దేవరావు దంపతుల కుమార్తె గంగామణి వివాహానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ పెద్దలు, యువత, మహిళలు అంతా కలిసి ఒక తాటిపైకి వచ్చారు. అమ్మాయి పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ఊరందరూ కలిసి రూ. 30,000 (ముప్పై వేల రూపాయలు) నగదును విరాళంగా సేకరించారు. సేకరించిన ఈ ఆర్థిక సహాయాన్ని గ్రామ పెద్దలైన యాదవరావు పటేల్, లింగు పూజారి, రాందాస్‌లతో పాటు ఇతర ప్రముఖులు కలిసి వధువు తల్లిదండ్రులకు కానుకగా అందజేశారు. తమ కుమార్తె వివాహానికి పెద్ద మనసుతో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచినందుకు వధువు తల్లిదండ్రులు గ్రామ పెద్దలకు, మహిళలకు, యువతకు చేతులు జోడించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలి

పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 20 ,( ప్రజాజ్యోతి ).** హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా, ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. నరేగా పథకం జూన్ 30 వరకు మాత్రమే కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీసీ డ్రెయిన్‌ల శుభ్రత పనులను నిరంతరంగా చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి సంరక్షణ కు సంబంధించి చేపట్టిన పనుల వివరాలను సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని వివరించారు. ఈ చర్యలకు గాను గత సంవత్సరం రాష్ట్టానికి ఎన్నో అవార్డులు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి హామీ పనులు పకడ్బందీగా కొనసాగాలని తెలిపారు. సంబంధిత అధికారులు అందరూ ఎప్పటికప్పుడు ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలన్నారు. జిల్లావ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఉష్ణోగ్రతలు అధికమయ్యే సమయానికి ముందే పనులు ముగించాలని తెలిపారు. ఉపాధి హామీ పనుల ప్రాంతాలలో ఖచ్చితంగా త్రాగునీరు, టెంట్ ఉండాలని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఉపాధి హామీ పథకంలో భాగంగా కల్పించాలని అన్నారు. ఈ వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిరిచెల్మ ఆలయంలో ఘనంగా 'హెరిటేజ్ వాక్' నిర్వహణ




**ఇచ్చోడ, మే 20, (ప్రజా జ్యోతి)** "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఇచ్చోడ మండలంలోని ప్రసిద్ధ సిరిచెల్మ ఆలయంలో 'హెరిటేజ్ వాక్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ బంగారిగూడ విద్యార్థి నులు ఉత్సాహంగా పాల్గొని ఆలయ చారిత్రక, సాంస్కృతి క విశిష్టతను తెలుసుకున్నారు. స్థానిక వారసత్వ సంపద ను పరిరక్షించుకోవాల్సిన బా ధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, విద్యార్థుల్లో పర్యాటక ప్రదేశాలపై అవగాహన పెంపొందిం చేందుకు ఈ హెరిటేజ్ వాక్ నిర్వహించినట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సిరిచెల్మ ఆలయ చరిత్ర, స్థానిక సంస్కృతి, పర్యాటక ప్రాధాన్యతతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్ర మాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రవి కుమార్, కేజీబీవీ ఉపాధ్యాయులు, ఆలయ కమిటీ స భ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జిల్లాలో జొన్న, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రాధాన్యత తో నిర్వహించాలి

కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమీక్ష





**ఆదిలాబాద్ బ్యూరో, మే 20, (ప్రజా జ్యోతి)** జిల్లాలో జొన్న, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో ఆయన గూగుల్ మీట్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని, ముఖ్యంగా పీఏసీఎస్ కార్యదర్శులు, సెంటర్ ఇన్‌చార్జీలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి, ధా న్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఆదేశిం చారు. సేకరించిన పంటను మిల్లులకు లేదా గోదాములకు తరలించే విషయంలో రవాణా శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లా రవాణా అధికారి, ఎంవీఐలు సమన్వయం చేసు కుంటూ తగినన్ని వాహనాలను అందుబాటులో ఉంచాలని, ఎక్కడా లోడింగ్ జాప్యం జరగ కుండా చూడాలని ఆదేశించారు. పిన్ పాయింట్ అధికారులు, ఎంపీడీఓలు, మండల వ్యవసాయ అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతులకు ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. రైతు లకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చిత్రూ, వ్యవసాయ శాఖ అధికారులు, ట్రాన్స్పోర్ట్ అధికారులు, పాల్గొన్నారు

## 1969,తోపాటు 2021 నుండి 2014 వరకు ఉద్యమంలో పాల్గొని బైండోవర్,ఎఫ్ఐఆర్

కేసులు,జైలుశిక్ష అనుభవించి, పేపర్ కటింగ్ ఉన్న నిజమైన ఉద్యమ కారులను గుర్తించాలి

తెలంగాణ ఉద్యమకారుల వేదిక స్టేట్ చైర్మన్ నరాల సత్యనారాయణ:





**మే 20, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని లక్ష్మీదేవి పల్లి లో గల శ్రీ వివేకవర్ధిని స్కూల్లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల వేదిక సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా,విశిష్ట అతిథిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రావణ బోయిన నర్సయ్య పాల్గొన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి కాకెల్లి సైమన్ తో కలిసి ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్టంలోని 33 జిల్లాలో 1969తోపాటు 2021 నుండి 2014 వరకు ఉద్యమ ఉద్యమంలో పాల్గొని పేపర్ కటింగ్ బైండ్వార్, ఎఫ్ఐఆర్, కేసుల్లో జైలు శిక్ష అనుభవించిన నిజమైన ఉద్యమకారులను గుర్తించి, ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి ఉద్యమకారుల సంక్షేమం కొరకు నియమించిన కమిటీ సభ్యులు కాలయా పన చేయకుండా నిజమైన ఉద్యమకారులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జూన్ 2వ తేదీన ఉద్యమకారుల ఐడి కార్డును అందజేసి తక్షణమే వారికి 25 వేల రూపాయల పింఛను, 250 గజాల ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి పది లక్షలు, హెల్త్ కార్డ్, ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు బస్సు, రైల్వే పాస్ అందజేసి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తోపాటు పిల్లలకు ఫీరీయంబర్స్మెంట్ ఉచిత విద్య అందించాలని కోరారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రావణ బోయిన నర్సయ్య మాట్లాడు తూ1969 నుండి ఉద్యమంలో ముందున్నామని అన్నారు. తప్పనిసరిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలలో నిజమైన ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టియువి జనరల్ సెక్రటరీ కాకెల్లి సైమన్, రాష్ట్ర కమిటీ సభ్యులు,ఉద్యమ కారులు పాల్గొన్నారు.

## అత్యంత పారదర్శకంగా అధికారుల బదిలీల ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 20, (ప్రజా జ్యోతి)** అత్యంత పారదర్శకంగా అధి కారుల బదిలీల ప్రక్రియ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావే శ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ బదిలీల ప్రక్రియ కొనసాగింది. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు లోబడి, సుదీర్ఘ కాలంగా ఒకే చోట పనిచే స్తూ బదిలీలకు అర్హత సాధించిన అధికారులకు కౌన్సెలింగ్ పద్ధతి ద్వారా నూతన విధులను కేటాయించడం జరిగింద న్నారు. ఎలాంటి సిఫార్సులకు తావులేకుండా, కేవలం సీని యారిటీ ప్రాతిపదికన మాత్ర మే ఈ ప్రక్రియను పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. పరి పాలనా సౌలభ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత వేగంగా చేరవేయడ మే ధ్యేయంగా ఈ బదిలీలు చే పట్టినట్లు వివరించారు. కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరిం చే అధికారులు విధి నిర్వహణ లో ఎలాంటి అలసత్వం వ హించకుండా, పూర్తి బాధ్యతా యుతంగా పనిచేయాలని ఆ దేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పు డూ అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. నూతనం గా బదిలీ అయిన అధికారులు తక్షణమే తమ పాత స్థానాల నుండి రిలీవ్ అయి, కొత్త ప్రాంతాలలో బాధ్యతలు స్వీకరించాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదన పు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, ఏఓ వర్ణ, సం బంధిత శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## జూన్ 2న సీఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల 2వ విడత ప్రారంభం

**దాదానగర్, ఎస్పీఎం ఎక్స్‌రోడ్డు సభాస్థలాలను పరిశీలించిన మంత్రులు**



**ఆసిఫాబాద్ మే 20 (ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జూన్ 2న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో బుధవారం సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని దాదానగర్, ఎస్పీఎం గ్రౌండ్ ఎక్స్‌రోడ్డు వద్ద సభాస్థలాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో కలిసి సభ ఏర్పాట్లు, భద్రత, ట్రాఫిక్, పార్కింగ్, ప్రజల రాకపోకలపై మంత్రులు అధికారులతో సమీక్షించారు. సీఎం పర్యటనకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానా, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే కి వినతి అన్నమొల్ల కిరణ్ సిఐటియు జిల్లా కార్యదర్శి**

**సమస్యలు పరిష్కరించాలి ఇచ్చిన హామీలను అమలు చేయాలి.**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 20, (ప్రజా జ్యోతి)**అంగన్వాడీలో సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు తెలంగాణా రాష్ట్ర కమిటీ పి లుపులో భాగంగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను అంగన్వాడీ యూనియన్ నాయకత్వం వినతి పత్రాన్ని అందజేశారు. అంగన్వాడీలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడి పని చేయించుకుంటున్నాయే తప్ప వారి సమస్యలను పరిష్కరించ డంలో చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదని ఆరోపించారు. ఇచ్చే అరకొర వేతనాలను కూడా సక్రమంగా చెల్లించడం లేదని పెండింగ్‌లో ఉన్న ఏప్రిల్ నెల వేతనాలు వెంటనే చెల్లించాలని, ప్రతినెల 1వ తేదీన అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18000 రూ.వేతనం పెంచాలని, పిఎఫ్ పి ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు గ్రాట్యూటి చెల్లించాలని, జీ వో నెంబర్ 14 సవరించి అం గన్వాడి టీచర్స్ఉహెల్పర్స్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కొత్తగా ఇచ్చిన సెల్ ఫోన్లు పనిచేయటం లేదని, వీటిని వెంటనే వెనక్కి తీ సుకోవాలని, 5జి నెట్వర్క్ ఫోన్స్ ఇవ్వాలని, లేకపోతే రాను న్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలపైన పెద్ద ఎత్తున పోరా టాలు చేస్తామని హెచ్చరించా రు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల ప రిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.సునీత, సిఐటియు సహాయ కార్యదర్శి రేసు సురేందర్, నాయకులు విమల, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉపాధి అవకాశాల ను సద్వినియోగపరచుకొని ఉన్నతంగా స్థిరపడాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఎమ్మెల్యే పాయల శంకర్**

**యువతకు ఉపాధి మార్గాలను చూపేందుకు జాబ్ మేళ నిర్వహించడం అభినందనీయం**





**ఆదిలాబాద్ బ్యూరో, మే 20, (ప్రజా జ్యోతి)** యువత ఉపాధి అవకాశాల ను సద్వినియోగపరచుకొని ఉన్నతంగా స్థిరపడాలి జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం మావల మండల కేంద్రంలోని చిలుకూరి లక్ష్మి గార్డెన్‌లో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించ డమే ధ్యేయంగా నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆదిలా బాద్ నియోజకవర్గ శాసన సభ్యులు పాయల్ శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడి ఎ పిఓ మంద మకరందు, ము నిసిపల్ చైర్ పర్సన్ బండారి అనూషలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ మెగా జాబ్ మేళాకు జిల్లా నలుమూలల నుండి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, డిప్లొమా పూర్తి చేసిన 7,611 మంది ని రుద్యోగ అభ్యర్థులు తమ బయోడేటాలతో భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలను చూ పేందుకు ఒకే వేదికపైకి 63 ప్రముఖ కంపెనీలు 16,000 ఉ ద్యోగాలతో తీసుకురావడం జరిగిందన్నారు. నేటి పోటీ ప్ర పంచంలో కేవలం డిగ్రీలు మాత్రమే సరిపోవని, మారుతున్న కాలానికి అనుగుణంగా యువత సాంకేతిక, కమ్యూని కేషన్ నైపుణ్యాలను(స్కిల్స్) పెంపొందించుకోవాలని సూచించారు ప్రభుత్వ ఉద్యోగాల కోసమే వేచి చూడకుండా, ప్రైవేట్ రంగంలో లభించే అవ కాశాలను ఒక మెట్టుగా భావించి కెరీర్‌లో స్థిరపడాలని సూచించారు. గ్రామీణ ప్రాంత అభ్యర్థులు అధైర్యపడకుండా ఆత్మ విశ్వాసంతో ఇంటర్వ్యూలను ఎదుర్కొని ఉద్యోగాలు సాధించాలని, తద్వారా తమ తల్లిదండ్రులకు, కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో జిల్లా యంత్రాంగం, నైపుణ్యాభివృద్ధి సంస్థల ఆధ్వర్యం లో నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తా మని, యువత ఉపాధి సాధ నలో జిల్లా యంత్రాంగం ఎల్ల ప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మె ల్యే పాయల శంకర్ మాట్లాడుతూ యువత తమ ప్రతిభను నిరూపించుకుని, లభించినఈ సువర్ణావకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని పిలుపుని చ్చారు. ప్రైవేట్ రంగంలో వ స్తున్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని భవిష్యత్తు లో ఉన్నత స్థానాల కు చేరుకో వాలని ఆకాంక్షించారు. నిరు ద్యోగుల సంక్షేమం కోసం భవి ష్యత్తులో జిల్లాలో మరిన్ని ఉపాధి కార్యక్రమాలను, ఉచిత శిక్షణ శిబిరాలను తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ జాబ్ మేళాలో పలు ప్రముఖ ఐటీ, బ్యాంకింగ్, ఫార్మా, మా ర్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా, మొత్తం 1,775 మంది అభ్యర్థులు వివిధ దశల్లో ఉద్యోగా లకు ఎంపికయ్యారు. వీరిలో 159 మంది అభ్యర్థులకు అతి థుల చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజే శారు. మరో 680 మంది అభ్యర్థులుతుది ఎంపిక కాగా, 93 6 మంది అభ్యర్థులు తదుపరి పరిశీలన కోసం షార్ట్ లిస్ట్ చేయ బడ్డారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధికల్పన అధికారి మిల్కా, డివైఎస్ఓ శ్రీనివా స్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, యువతీ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పండుగకు జూన్ 2వ తేదీన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి రానున్న సందర్భంలో

## కొమురం భీం జిల్లాను సందర్శించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు అక్రిడిటే షన్ కార్డులు అంద జేసిన సమాచార పౌర సంబం ధాల,గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:

**మే 20, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో జూన్ 2వ తేదీన జరగనున్న ఇందిరమ్మ పండుగలు రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న ప్రాంతాలను బుధవారం రాష్ట్ర ఆబ్కారీ -మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె.హరిత, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, అధికారులతో కలిసి సందర్శించి ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అనేక మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందని, ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. జూన్ 2వ తేదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇందిరమ్మ నిర్మాణం పండుగ ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి జిల్లాలోని 3 గ్రామాలను పరిశీలిస్తారని తెలిపారు. జిల్లాలోని కొఠారి గ్రామంలో గిరిజన బిడ్డలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిందని, ఆదివాసీల ఇండ్ల కష్టాలు తొలగించిందని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు మొదటి







ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళను ఇంటి పెద్దగా గుర్తించి సంక్షేమ ఫలాలను అందిస్తుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, విద్య సంస్థలను బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తూ ప్రజలకు అందుబాటులో స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడంతో పాటు, మరింత వేగవంతమైన, మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలల ద్వారా వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించి ప్రజలకు మరింత చేరువలో వైద్యాన్ని ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం 2వ విడతలో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇండ్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026-28 సంవత్సరానికి గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో నలువ లేని స్థితిలో ఉన్న పార్వతి కుటుంబానికి నెల రోజులకు సరిపడా బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ

**నిరుపేదల ఆపన్న హస్తం సఖి మనస పుత్రిక సఖి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ:**



**మే 20 సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** హైదరాబాద్ మహిళా మండలి సఖి ఆధ్వర్యంలో ఇప్పటివరకు పలు సేవా కార్యక్రమాల్లో భాగం గా హైదరాబాద్ హస్తినపురానికి చెందిన పార్వతి,వెంకటేష్ దంప తులు ఆటో నడుపుతూ అద్దె ఇంట్లో తమ నిత్య జీవనాన్ని కొనసాగిస్తూ ఉన్న తరుణంలో అను కోకుండా పార్వతి భర్త వెంకటేష్‌కు ప్రమాద ఘటన సంభవించి ఆక్సిడెంట్ జరగడం వల్ల రెండు కాళ్లు విరిగిపోయి నడవలేని స్థితిలో పార్వతి కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో ఉండడంతో హైదరాబాద్ సఖి మహిళా మండలి వారిని అక్కున చేర్చుకొని సఖి ఆధ్వర్యం లో ఆదినగాథ దాపుర పరిస్థితుల్లో ఉన్న పార్వతి కుటుంబాన్ని సఖి ఆధ్వ ర్యంలో నెలకు సరిపడా బియ్యం నిత్య వసరుకు లు పంపిణీ చేశారని సఖి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మ న్ నరాల సత్యనారా యణ తెలిపారు.అనంతరం వారు మాట్లాడు తూ.. సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని అందులో భాగంగానే ఈరో జు ప్రమాద ఘటనలో రెండు కాలు విరిగిపోయి మంచా నికి పరి మితమైన నడవ. లేని దాపుర పరిస్థితిలో ఉన్న పార్వతి, వెంకటేష్ ఆర్థిక పరిస్థితిని అఖి మహిళా మండలి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూల వనజ తమ దృష్టికి తీసుకురావడంతో అ కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశా మని సఖి మహిళా మండలి సఖి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలిపారు. సఖి నిరుపేదల అప్పన్న హస్తం, మనసా పుత్రిక సఖీ సేవ ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఆసరాగా సఖి మహిళా మండలిస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు

# నేడే సరస్వతీ అంత్య పుష్కరాల ప్రారంభం

**కంచి స్వామీ శ్రీ విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం**

**హైదరాబాద్ :** కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది. పుష్కర స్నానాలు మే 21 వ తేదీ నుండి 12 రోజుల పాటు (జూన్ 1 వరకు) జరగనున్నాయి. ఈ పుష్కరాలకు 30 నుండి 40 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామీజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ :** స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి బాధితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ సీపీ బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు చేశారు. ఈ ఉదయం చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు.చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని,రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు.

# ఎస్సీ లోన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం 21వ తేదీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాం

**సిర్పూర్ (టి) మండల పరిషత్ అభివృద్ధి అధి కారి, సత్యనారాయణ** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల పరిషత్ అభివృద్ధి అధి కారి,పి.సత్యనారాయణ మాట్లాడుతూ... ఎస్సీ కార్పొరేషన్ లోన్ కొరకు మండల కేంద్రంలో దర ఖాస్తుచేసుకున్న దరఖాస్తు దారులకు నేడు 21వ తేదీ గురువారం రోజున ఉదయం 10:30 గంట లకు నుండి సిర్పూర్(టి) మండ ల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు.దరఖాస్తు చేసు కున్న దరఖాస్తుదారులు తమ వెంట ధ్రువీకరణ పాత్రలతో సకాలంలో హాజరు కావాలని సిర్పూర్ (టి)ఎంపీడీఓ,పి.సత్యనారా యణ తెలిపారు.

# ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

**హైదరాబద్:** తీవ్రమైన వడ గాలులు, ఎండ తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.